కళారంగానికి పూర్వవైభవం

విశాలాంధ్ర-పులివెందుల: అంతరించిపోతున్న కళారంగానికి నృత్య పాఠశాలలు పూర్వ వైభవం తీసుకొస్తున్నాయి. పండుగలు, పర్వదినాలు, ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలు తదితక కార్యక్రమాలలో చిన్నారులు అద్భుత ప్రదర్శనలిస్తూ శహబాష్ అనిపించుకుంటున్నారు. పులివెందుల పట్టణంలో వెలసిన సంగీత నాట్య పాఠశాలల వైపు చిన్నారులు కూడా మొగ్గుచూపుతున్నారు. అటువంటి వాటిలో శ్రీరాజా కళానిలయం ఒకటి. పట్టణ పరిధిలోని చిన్నరంగాపురం గ్రామానికి చెందిన రాజా అను నాట్య కళాకారుడు సుమారు పదేళ్ల క్రితం ఇక్కడ శ్రీ రాజా కళానిలయం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది చిన్నారులను జానపద, శాస్త్రీయ రంగాలల్లో ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దారు. స్థానికంగానే కాకుండా జిల్లాయేతర ప్రాం తాలల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఇచ్చి రాజా అరుదైన గౌరవం సంపాదించుకున్నారు. రాజా ఏర్పాటు చేసిన నాట్య ప్రదర్శనలకు జిల్లాస్థాయి అధికారులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలను అందుకున్న ఘనత రాజాకే దక్కింది. ఇటీవల సీఎం జగన్ పులివెందుల పర్యటన సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీరాజా కళానిల యం చిన్నారుల అద్భుత ప్రదర్శనలకు మన్నలను పొందారు. చిన్నారు ల ప్రతిభ పట్ల జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు ప్రశంసించినట్లు స్నేహితఅమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు వెల్లడించారు. కానీ ఎంతో మంది నిరుద్యోగులు తమకు ఉద్యోగంలేదనే వారు కొంద రు నిరాశ నిస్పృహలతో వ్యసనాలకు బానిసలయ్యేవారు మరికొం త మంది సమాజంలో ఉన్నారు. ఇటువంటి వారికి తనకున్న పరిజ్ఞానం తో ఎంతో మంది చిన్నారులను ఉత్తమ కళాకారులుగా తీర్చిదిద్దుతూ తాన ను జీవనం సాగిస్తున్న శ్రీరాజా కళానిలయం నృత్యమాస్టర్ రాజా ఒక స్ఫూర్తి.

రైతు కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం అలవల పాడులో ఆత్మహత్య చేసుకున్న రైతు సాంబశివారెడ్డి కటుంబానికి పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, టీడీపీ తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ సభ్యులు సబ్బీర్‌లు పరామర్శించారు. గ్రామంలో అప్పులబాధ తాళలేక సాంబశివారెడ్డి బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారు అలవలపాడు గ్రామానికి వెళ్లి రైతు కుటుంబ సభ్యులను ఓదార్చారు. అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వారి వెంట అమర్‌నాథరెడ్డి, నామా వినయ్, జగన్నాథరెడ్డి తదితరులు ఉన్నారు.

పేదల అభివృద్ధే వైసీపీ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చెన్నూరు : పేదల అభివృద్ధే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని వారి అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం చెన్నూరు సచివాలయం-2లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని వైసీపీ ప్రభుత్వంలో ఎవరైతే పేదలు ఉన్నారో వారిని గుర్తించి వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్నామని వాలంటీర్ వ్యవస్థ ద్వారా వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎన్‌భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), శ్రీలక్ష్మీ, దిలీప్‌రెడ్డి, ఎర్రసాని మోహన్‌రెడ్డి, టౌన్‌కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, డీసీఎంఎస్ ప్రతాప్‌రెడ్డి, అన్వర్ హుసేన్, అబ్దుల్‌రబ్, రఘురామిరెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాసరాజు, చంద్ర, నాగిరెడ్డి, నిత్యపూజయ్య, సాధు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన

విశాలాంధ్ర-కురబలకోట : ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం చేపడుతున్నామని సబ్ కలెక్టర్ మురళి అన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్లు, సచివాల ఉద్యోగులు ఏ విధంగా సర్వే చేస్తున్నారనే విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటి దగ్గర కనీసం 15 నిమిషాలు ఉండి వారికి ప్రభుత్వ కార్య క్రమాలపై పూర్తిగా అవగాహన కల్పించారు. వారికి కావలసిన ధృవపత్రాలు, లబ్ధి పొందని స్కీములు ఉంటే వెంటనే నమోదు చేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఇళ్లను సర్వే చేయాలని ఆదేశించారు. పార్టీలకు అతీతంగా సమస్యలు పరిష్క రించాలని సూచించారు. జగనన్న సురక్షలో కూడా ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిపి దస్త గిరి, తహశీల్దార్ భీమేశ్వరావు, ఎంపిడిఒ దిలీప్కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎంటిజి. ప్రసాద్, విఆర్ ఒ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు పాల్గొన్నారు. నిమ్మనపల్లి : ప్రస్తుతం ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్ రెడ్డి తెలిపారు.

రథశాల షట్టర్, సీసీటీవి మరమ్మత్తులు చేపట్టాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం లోని వీరబ్రహ్మం గారి రథశాల షట్టర్, దేవస్థానం ప్రాంగణంలోని సీసీటీవి కెమెరాల మరమ్మత్తులు చేపట్టాలని సీపీఎం బ్రహ్మంగారి మఠం మండల కమిటి ఆధ్వర్యంలో దేవస్థాన ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజికు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గోవింద్ మాట్లాడుతూ బ్రహ్మంగారి రథశాలకు సంబంధించిన షట్టర్ ఊడిపోయి సంవత్సరం కాలం దాటిపోయిందని అయిన ఇంతవరకు మరమ్మత్తులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. షట్టర్ లేకపోవడం వల్ల రథం ఎండకు, వానకు ఎండుతూ, తడుస్తూ ఉందని అన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికుల వస్తువులు దొంగ లించబడిన ఏవైనా అనుమానాస్పద సంఘటనలు జరిగిన సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించే అవకాశం ఉందని అవి సరిగ్గా పనిచేయక పోయిన అధికారులు పట్టించుకోక పోవడం ఆశ్చర్యంగా ఉందని, అధికారులు అలసత్వం వీడి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్‌చేశారు. ఈ కారక్రమంలో సీపీఎం మండల కమిటి సభ్యులు గండిసునీల్‌కుమార్, అజయ్, కుమార్, రాహుల్, అరవింత్ పాల్గొన్నారు.

నిరుపేదలకు విద్య, వైద్యం అందించడంలో శ్రీఎం ఆదర్శనీయం: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి

విశాలాంధ్ర-మదనపల్లె రూరల్ : స్వస్థ్య ఆసుపత్రి కేవలం వైద్యం కోసమే కాకుండా అంతకుమించి సేవలందించడానికి నిర్మించామని సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు ఆధ్యాత్మికవేత్త శ్రీ ఎం అన్నారు. మదనపల్లి లోని సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2021 ఫిబ్రవరిలో అప్పటి భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ శంకుస్థాపన చేసిన 50 పడకల మల్టీ స్పెషాలిటీ స్వస్థ్య ఆసుపత్రిని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి గురువారం ప్రారంభించారు. సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు ఆధ్యాత్మికవేత్త శ్రీ ఎం మాట్లాడుతూ స్వస్థ్య ఆసుపత్రి కేవలం వైద్యం కోసమే కాకుండా అంతకుమించి సేవలందించడానికి నిర్మించామని తెలియజేశారు ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ ఏం సేవలను కొనియాడారు. సత్సంగ్ ఫౌండేషన్ యొక్క వ్యవస్థాపకుడు శ్రీ ఎం గారు ఆధ్యాత్మిక వేత్త మాత్రమే కాకుండా సంఘసంస్కర్త అని .. నిరుపేద కుటుంబాలకు విద్యను వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న విద్య మరియు వైద్య సేవలకు శ్రీ ఎం గారు ఆదర్శనీయమని అన్నారు. కోవిడ్ 19 సమయంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మదనపల్లిలో ఒక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని సంకల్పించారు. ఈ ఆసుపత్రిని ఇప్పుడే సందర్శించానని, ఇందులో అన్ని రకాల సేవలు అందించబడతాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల ద్వారా ఎంతోమంది మరణిస్తున్నారని జాతీయ రహదారుల పై రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు వారిని అతి తొందరగా ఆసుపత్రిలో చేర్పిస్తే వారి ప్రాణాన్ని రక్షించుకోవచ్చు అని అన్నారు. మదనపల్లె దగ్గర ఉన్న జాతీయ రహదారులపై ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే వారికి అత్యవసర సేవలు అందించడానికి స్వస్థ్య ఆసుపత్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. మానవతా విలువలు, ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ .. అనే మూడు అంశాలు మన సమాజానికి మూడు మూల స్తంభాలని, వీటిని దృష్టిలో పెట్టుకుని మన గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఆత్మ నిర్భర్ భారత్ అనే నినాదాన్ని ఇచ్చారని తెలియజేశారు. ప్రస్తుతం మన దేశానికి మరియు మన సమాజానికి సుస్థిర అభివృద్ధి అనేది ఎంతో అవసరమని దీనికి నీటి సంరక్షణ, అడవుల సంరక్షణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై మనం దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ మంత్రిగా రోడ్లను నిర్మించేటప్పుడు ఎన్నో చెట్లను నరికి వేయాల్సి వస్తుందని దీనికి ప్రత్యామ్నాయంగా చెట్ల మార్పిడి విధానాన్ని తీసుకొచ్చామని తద్వారా ఎన్నో చెట్లను నరికి వేయకుండా ఆపగలిగామని ఆయన అన్నారు. తెలుగు సినిమాలలో నటిస్తున్న శివాజీ షిండే గారు కూడా మొక్కల పరిరక్షణపై ఎన్నో సేవలందిస్తున్నారని కొనియాడారు. సత్సంగ్ ఫౌండేషన్ విద్య, వైద్యం మరియు పర్యావరణ పరిరక్షణ పై ఎన్నో సేవలు అందిస్తూ మన దేశానికే తలమానికంగా ఉందని కొనియాడారు. జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ఏ రాష్ట్రాన్ని వివక్షతో చూడలేదని అన్ని రాష్ట్రాలకు సమానంగా సహాయ సహకారాలు అందించామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి మరియు చుట్టుపక్కల ప్రాంతాలకు సేవలు అందిస్తున్న శ్రీ ఎం గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని ఉద్దేశించి మాట్లాడుతూ గడ్కరి గారిని రాజంపేట నియోజకవర్గానికి ఎన్నోసార్లు పిలిచినప్పటికీ ఆయన రాలేకపోయారని స్వస్థ్య ఆసుపత్రి ప్రారంభోత్సవ రోజు అయిన ఈరోజు మరువలేనిదని అన్నారు. నితిన్ గడ్కరి గారు ఏ రాష్ట్రాన్ని వివక్షతో చూడరని, ఎంపీ ఏ పార్టీ వారైనా సరే వారికి అందుబాటులో ఉంటారని అందువల్లే మన రాష్ట్రంలో మరియు మన నియోజకవర్గంలో జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతమైందని, ఎన్నో కొత్త రహదారులను ఏర్పాటు చేసుకోగలిగామని అటువంటి సహాయ సహకారాలు అందించిన నితిన్ గడ్కరి గారికి చేతులు జోడించి నమస్కరిస్తున్నానని మిథున్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష. స్వస్థ్య ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారికి నమస్కరిస్తూ ... స్వస్థ్య ఆసుపత్రి లాంటి సేవా దృక్పథంతో ఉన్న ఆసుపత్రులు మరెన్నో రావాలని ఆకాంక్షించారు. మదనపల్లె మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు స్వస్థ్య ఆసుపత్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అన్నమయ్య జిల్లాకు ఒక మణిహారమని అన్నారు. మన అన్నమయ్య జిల్లాలో ఇలాంటి మరెన్నో ఆసుపత్రుల నిర్మాణాలకు దాతలు ముందుకు రావాలని కోరారు. అన్నమయ్య జిల్లాలో నిర్మించబడుతున్న జాతీయ రహదారులకు సహాయ సహకారాలు అందిస్తున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరి గారికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాష, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మదనపల్లి ఆర్డీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కులను సాధించుకోవాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-పులివెందుల: పోరాటాల ద్వారానే హక్కులను సాదించుకోవాలని విద్యార్థులకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పిలుపునిచ్చింది. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై సదస్సులు ఏర్పాటు చేసిన నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు మాట్లాడుతూ అటు వేధంలోనూ ఇటు రాష్ట్రంలోనూ విద్యావ్యవస్థ విచ్ఛిన్నానికి గురవుతోం దన్నారు. పేద, బడుగ, బలహీన వర్గాలకు అందని ద్రాక్షలా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో కాథారి కమీషన్ సిఫారసులు ప్రకారం దేశ జీడిపిలో 6శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 2.9శాతం మాత్రమే కేటాయించడం దుర్మార్గమన్నారు. బిజెపి విధానాలను ఎండగట్టాల్సి న రాష్ట్ర ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం 117, 77,84.85 జీవలోను తీసుకొచ్చి విద్యార్థుల జీవితాలను సర్వనాశనం చేసిందన్నారు. విద్యార్థులను చైతన్యపరస్తూ జిల్లా వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. సమస్యల పోరాటాలకు సిద్దంకావాలని వారు విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పులివెందుల కార్యదర్శి బాబు, అధ్యక్షుడు కల్యాణ్, నాయకులు కటారి శివ, సీపీఐ నాయకుడు మిద్దె మురళీ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల పనితీరును పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలోని శివపురం రైతు భరో సా కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ మునిశేఖర్ రెడ్డి ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ గణేష్, ఆర్డీవో వెంకటరమణ మరియు జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల పనితీరును మరియు రైతుకు కావలసిన పరికరాల గురించి వైయస్సార్ యంత్ర సేవా కేంద్రాల పనితీరును అడిగి తెలుసుకోవడం జరిగింది. వైయస్సార్ యంత్ర సేవ కేంద్రంలోని మల్టీ క్రాఫ్ట్ త్రిషరు యొక్క పనితీరును పరిశీలించడం జరిగింది. రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఇంకా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం కృష్ణమూర్తి, మరియు మైదుకూరు మండల వ్యవసాయ అధికారి పి. ప్రసన్న, తాహసిల్దార్ అనురాధ, వి ఏ ఏ హరిత ,స్థానిక సర్పంచ్ భాస్కర్ రెడ్డి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

శ్రీ చైతన్య విద్య సంస్థల చైర్మన్ మృతి తీరని లోటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ బి.ఎస్. రావు మృతి తీరని లోటు అని కడప జోన్ ఏజీఎం రమణ తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలను స్థాపించి దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులను డాక్టర్ల గాను ఇంజనీర్ల గాను ఐఏఎస్ ఐపీఎస్‌లుగా అందించిన ఘనత బిఎస్ రావు కె దక్కుతుందన్నారు. విద్య రంగంలో అంతులేని సేవ చేసి ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను భారతదేశ వ్యాప్తంగా రాణింప చేసిన ధీరుడు అని కొనియాడా రు. అటువంటి మేధావి మృతి చెందడం విద్యాసంస్థలకు తీరని లోటు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. దేశవ్యాప్తంగా 321 జూనియర్ కాలేజీలు 322 శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్ 107 శ్రీ చైతన్య సిబిఎస్‌సి స్కూల్స్ స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.

టైగర్ దోమ కాటు ప్రాణాంతకం

విశాలాంధ్ర-పీలేరు: విష జ్వరాలలో డెంగ్యూ జ్వరం ఒకటి.. దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ప్రమాదమని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. గురువారం తలుపుల గ్రామంలో డెంగ్యూ నివారణ మాసోత్సవాల కార్యక్రమములో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండయ్య హాజరైన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళా సభ్యులతో మాట్లాడుతూ, ప్రత్యేకమైన పరీక్షలు చేస్తే తప్ప డెంగ్యూ జ్వరం అని గుర్తించలేమని జ్వరం ఏదైనా నిర్లక్ష్యం చేయరాదని ఇది ఈడీస్ ఈజిప్ట్ (టైగరదోమ)అనే దోమ పగటి పూట కుడితే వస్తుందని,నిల్వనీటిలో మాత్రమే పెరిగే ఈ టైగర్ దోమ కుడితే జ్వరం, ఒళ్ళు,తలనొప్పి,నీరసం ఆయాసం, కళ్ళు తిరగడం, శరీరంపై మచ్చలు ఈ డెంగ్యూ జ్వరం ప్రధాన లక్షణాలని,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, రక్తహీనతతో బాధపడే వారికి, గర్భిణీలకు, మధుమేహులు, చిన్నపిల్లలకు దోమకాటు ప్రాణాంతకం అని,దోమ కటేయకుండా దోమతెర,కిటికీలు మెస్స్ పెట్టాలని,నీరు నిల్వ లేకుండా చూస్తూ..దోమలుంటే,దోమ నివారణ మందులు పిచికారీ చేయాలని మరియు దోమలు పెరిగే ప్రాంతాల్ని టైర్లు ,రాళ్లు,చిప్పలు, నిర్మూలించాలని ఫ్రైడే-డ్రై డే,విధిగా పాటించాలని, కొండయ్యతెలిపారు. కార్యక్రమంలో ఏ.యన్.యం.నాగవేణి, సి.హెచ్.ఓ.కుముదా, సి.సి.నరసింహులు, ఆశా కార్యకర్తలు సుజాత, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

కో-ఆప్షన్ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలం కో-ఆప్షన్ ఎన్నికను ఏకగ్రీవ ఎంపిక చేశారు. మండలంలో మొత్తం ఎంపీటీసీ 13, ఎంపీటీసీలు 9మంది ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికల అధికారి నరసింహారెడ్డి, మండల ఎన్నికల అధికారి వెంగమునిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కో-ఆప్షన్ ఎన్నిక ఎంపీఈ వీరనారాయణ రెడ్డి మరో కొంతమంది ఎంపీటీసీ సభ్యులు ఎన్నిక నిర్వహిం చారు. గత కొన్ని నెలలుగా కో-ఆప్షన్ సభ్యుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానాన్ని కో-ఆప్షన్ సభ్యునిగా సోమిరెడ్డిపల్లె బాలస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కో-ఆప్షన్ సభ్యుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానానికి కో-ఆప్షన్ సభ్యునిగా ఎంపీటీసీల మద్దతుతో సోమిరెడ్డిపల్లె బాలస్వామిని కో-ఆప్షన్ సభ్యునిగా ఎంపీపీ బలపరచడం జరిగిందని వారు తెలిపారు. ఈ సంధర్భంగా కో ఆప్షన్ సభ్యుడు బాలస్వామి మాట్లాడుతూ తనకు మండల కోఆప్షన్ సభ్యునిగా ఎంపిక చేసిన మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డికు, జడ్పీటీసీ రామగోవిందారెడ్డికు, ఎంపీటీసీ సభ్యులకు మరీ ముఖ్యంగా మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డికు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతలు కల్పించిన ఎంపీటీసీలతో పాటు ప్రజలకు కూడ ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరవేసే విధంగా తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎంపీపీ వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇటివల కోఆప్షన్ సభ్యుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానానికి గురువారం కోఆప్షన్ సభ్యునిగా 9మంది ఎంపీటీసీ సభ్యులతో ఏకగ్రీవం చేయడం జరిగిందని, అందరి సహాయ సహకారాలతోనే ఎంపిక చేయడం జరిగిందన్నారు. 2024 నాటికి పార్టీని గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతానికి అందరు ప్రజాప్రతినిదులతో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు కూనపూలి సుహాసిని, మూరతోటి లలితమ్మ, ఎంపీటీసీ సభ్యులు, వైకాపా నాయకులు పాలరామిరెడ్డి, మండల కన్వీనర్ రాజానాయుడు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజల ప్రభుత్వం

స్వర్ణయుగాన్ని తలపిస్తున్న సీఎం జగన్‌పాలన
అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
:ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొనసాగుతోందని సంక్షే మం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో రెండవ సచివాలయం పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొన్నాశీను, ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్ రెడ్డి, సున్నపురాళ్లపల్లె సర్పంచ్ టి.వరలక్ష్మీ, కలమల్ల 2 ఎంపీటీసీ లీలావతి, కలమల్ల 3 ఎంపీటీసీ సుహాసిని తదితరులతో కలిసి ఎమ్మెల్యే దరఖాస్తుదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో పాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తోందని గుర్తుచేశారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా వైసీపీ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తుచేశారు. గాంధీజీ కలలు గన్న స్వరాజ్యాన్ని వాలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. అంతకు ముందు నాయకులను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించా రు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యేదృష్టికి తేగా వాటిని పరిష్కరించాలని అక్కడే ఉన్న సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, ఈవోపీఆర్డీ రంతుల్లయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి గడ్కరీకి ఘనవీడ్కోలు

విశాలాంధ్ర-మదనపల్లె రురల్: రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి నేడు మదనపల్లె పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం 5.42 గం. లకు బిటీ కాలేజ్ హెలి ప్యాడ్ కు చేరుకున్నారు. కేంద్ర మంత్రివర్యులకు బిటి కాలేజ్ గ్రౌండ్ నందు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆత్మీయ వీడుకోలు పలికారు. ఇందులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ప్రభుత్వ చీఫ్ విప్పు ప్రసాద్ రాజు, జిల్లా కలెక్టర్ గిరిష పిఎస్, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాష, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్ పర్సన్ మనోజ రెడ్డి, మదనపల్లి ఆర్డీవో మురళి,డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి బిజెపి రాజంపేట పార్లమెంటు జిల్లా ప్రెసిడెంట్, ఎం.పార్థసారథి కదిరి మాజీ ఎమ్మెల్యే, ఏ.మంగరాజు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ తంబళ్లపల్లె, నాగరెడ్డెమ్మ రాష్ట్ర బిజెపి ఈసీ మెంబర్, కే.అంజనమ్మ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్, కే.రవీంద్ర రాష్ట్ర గిరిజన మోర్చా సెక్రటరీ ఎం.వేణుగోపాల్ రాష్ట్ర ఓబిసి మోర్చా ఈసీ నెంబర్, శంకర్ మూర్తి బిజెపి టౌన్ ప్రెసిడెంట్ బి. కొత్తకోట, కేంద్ర మంత్రికి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన రామాపురం మహా పుణ్యక్షేత్రం

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం మండలంలోని రామాపురం మహా పుణ్యక్షేత్రంలో నిత్య కళ్యాణ దేవతా మూర్తిగా వెలుగొందుతున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆయన జన్మదిన ఆషాడ మాస కృత్తిక నక్షత్రం ఆడికృత్తిక మహోత్సవం, అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారి జన్మదినోత్సవ వేడుకలు కన్నుల పండుగ జరిగాయి..పార్వతీ పరమేశ్వరుల ప్రియ పుత్రుడైన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆషాడ మాసంలో కృత్తికా నక్షత్రం రోజు న, అవతరిం చినట్లుగా శాస్త్రాలు పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ భువి లో ఎక్కడా లేని విధంగా కమలాపురం మండలం శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో సుబ్రహ్మణ్య స్వామి వారికి శ్రీ వల్లి దేవసేన దేవసేన సమేతంగా గత తొమ్మిది సంవత్సరాలుగా నిత్య కళ్యాణ మహోత్సవం సాంప్రదాయబద్ధంగా వేదక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి శత అష్టోత్తర కలశాభిషేకం ,కావడి సేవ, కాలసర్ప దోష సర్ప దోష నాగ దోష రాహు కేతు దోష నివృత్తి హోమాలతో పాటు రుద్ర హోమం సుబ్రహ్మణ్య స్వామి హోమం నిర్వహించారు. సాయంత్రం మయూర వాహనంపై మాడవీధుల లో స్వామి వారి ఊరేగింపు ఉత్సవం జరిగింది. శ్రీ వల్లి దేవసేన మూలవిరాట్ లకు మహా మంగళహారతి కనుల పండుగ గా జరుగునాయి.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసే భక్తాదులకు పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్ల చేసినారు. ఆలయ వేదపండితులు జగదీష్ శర్మ ప్రదీప్ శర్మ మారుతి రామ శర్మల ఆధ్వర్యంలో పూజా సేవలు నిర్వహించారు. ఆడి కృత్తిక మహోత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొనాలని ఆలయ సేవకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హరిహరాదులను దర్శించుకున్నారు.

విద్యాభివృద్ధికి బి.ఎస్.రావు కృషి వెలకట్టలేనిది

విశాలాంధ్ర -రాజంపేట: బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బొప్పన సత్యనారాయణ రావు (బిఎస్ రావు) కృషి వెలకట్టలేనిదని ఏజీఎం రమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థులను ప్రపంచ విజేతగా తీర్చిదిద్ది, లక్షలాదిమందికి జీవితాన్నిచ్చి,విద్యారంగానికి మార్గదర్శిగా, సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహనీయులు బిఎస్ రావు అన్నారు. గురువారం ఆయన మరణ వార్త వినగానే దిగ్భ్రాంతికి గురి కావడం జరిగింది అన్నారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. దేశవ్యాప్తంగా 321 జూనియర్ కళాశాలలు,322 టెక్నో స్కూల్స్,107 సీబీఎస్ఈ స్కూల్స్ స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ఆయన కళలను సహకారం చేసేందుకు వారి అడుగుజాడల్లోనే ఉమ్మడి కడప జిల్లాలో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలను ప్రగతి పదంలో నడిపించేందుకు శక్తి వాంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.

మహిళ మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం రాచకుడుపల్లి మెట్ట ప్రాంతానికి చెందిన సుంకర రాజేశ్వరి (29) మహిళ తమ ముగ్గురు బిడ్డలతో సహా కనబడుటలేదని ఫిర్యాదు రావడంతో స్థానిక ఎస్ఐ మధుసూదన్ రావు గురువారం నాడు మహిళా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అనుమానితులను విచారిస్తున్నామని ఎస్సై తెలిపారు.

వైసిపి మాటలు అర్థరహితం

విశాలాంధ్ర-సుండుపల్లి : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలో ఎండిఓ ఆఫీస్ ఎదుట జనసేన కార్యకర్తలు నిన్న జరిగిన పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ ను కాల్చినచోట పసుపు నీళ్లు చల్లి తదనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జన సైనికుడు జగిలి ఓబులేసు మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటరీ తప్పుపట్టలేదని వాలంటరీ వ్యవస్థ మాత్రమే సరిగా లేదని, డిగ్రీలు చదివిన వాలంటీర్లకు కనీస వేతనం లేదని, ప్రజల యొక్క పూర్తి వివరాలను సేకరించి కొందరు వాలంటీర్లు వాటిని దుర్వినియోగం చేస్తున్నారని, అంతేతప్ప అందరి వాలంటీర్లను పవన్ కళ్యాణ్ తప్పుబట్టలేదని తెలియజేశారు. రాబోయే సార్వత్రా ఎన్నికలలో ప్రజలే జగన్మోహన్ రెడ్డికి తగు గుణపాఠం చెప్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వంటేరు రాజా, సలీం, శ్రీనివాసులు, వీర మహిళ రెడ్డి రాణి పాల్గొన్నారు.

ఆరుగురు పేకాట రాయలు అరెస్టు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లి పంచాయతీ బోయపల్లి గ్రామ సమీపంలో గురువారం తెల్లవారు జామున పేకాట స్థావరాలపై దాడి చేసి ఆరుగురు పేకాట రాయుళ్లను10600 నగదు స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వచ్చే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలయిక ఖచ్చితంగా జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు మార్పు కూడా పొత్తు కు సంకేతం మాజీ మంత్రి బీజేపీ నేత ఆదినారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొత్తు పై సంచలన వ్యాఖ్యలు చేశారు.జగన్ ఓ కలుపు మొక్క అని జగన్ ను ఎవరు కలుపుకోరు అన్నారు.జగన్ పై ఉన్న కేసులు బయటికి తోడి మోడితొక్కుతారన్నారు. వివేకా హత్య కేసులో నాపై మోపి 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా వాడుకున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్ వై నాట్ జీరో అన్నారు. ప్రొద్దుటూరులో ఇద్దరి స్థలం వివాదంపై మా తమ్ముడు పంచాయితీ చేస్తే ఆ కేసు మా తమ్ముడుపై తప్పుడు కేసు నమోదు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, లక్ష్మణ్, దస్తగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధి లోని 15వ వార్డు లోని బాలాజీ నగర్ 2వ వీధిలో రూ.20లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం రూ.20లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి, కాలువల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, కౌన్సిలర్ వెంకటసుబ్బారెడ్డి, వెల్లాల కుమార్‌రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయానికి ఇంటాక్ పుస్తకాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లా లో ఉన్న విద్యార్థులు యువత ప్రజలు మన జిల్లాలో ఉన్న పర్యాటక వారసత్వ సంపదను అందరూ తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య అన్నారు. రాయల్ కరీం సేవా సమితి అధినేత ఇన్ టాక్ సీరియస్ సభ్యులు అబ్దుల్ రాహుల్ కరిముల్లా తమ వద్ద ఉన్న ఇంటాక్ కేంద్ర కార్యాలయం ఢిల్లీ నుండి వచ్చిన ఇంటాక్ పర్యాటక వారసత్వ పుస్తకాలను కొండ సుబ్బయ్య చేతులు మీదుగా జిల్లా గ్రంథాలయంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ బాబ్జికి అందజేశారు. కొండా సుబ్బయ్య మాట్లాడుతూ ఇన్ టాక్ సభ్యులు కరిముల్లా భారత దేశ వార సత్వ పర్యాటకకు సంబంధించిన పుస్తకాలను జిల్లా గ్రంథా లయ కేంద్రంలో అందజేయడం ఎంతో సంతోష్ దాయకమని ఇలాంటి పుస్తకాలను యువత విద్యార్థులు అందరూ తిరిగించి వారసత్వ సంపదలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు.

రైతు ఇంట మెరిసిన ఆణిముత్యం

విశాలాంధ్ర-పులివెందుల: ఓ రైతు ఇంట ఆణిముత్యం మెరిసింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా చదువులో ముందంజలో ఉంటారని సమీర నిరూపించింది. వేలకు వేలు ఫీజులు చెల్లించి ప్రైవేటు విద్యాసంస్థలలో చదివే కంటే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆశించిన ఫలితాలు సాధించ వచ్చని సమీర రుజువుచేసింది. పదో తరగతిలో అత్యంత ప్రతిభ చూపి ట్రిపుల్‌ఐటీలో సీటు సంపాదించడం ఆ విద్యార్థిని పట్టుదల, కృషి, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. సింహాద్రిపురం మండలం గురజాల గ్రామంలో లీలావతి, విజయభాస్కర్‌రెడ్డిల కుమార్తె ఊహా సమీరా వేంపల్లెలోని హైస్కూల్ ప్లస్ బాలికల పాఠశాలలో 2022-23 బ్యాచ్‌కి సంబంధించి టెన్త్ పూర్తిచేసింది. పదో తరగతి పరీక్షా ఫలితాలల్లో 570 మార్కులు సాధించారు. దీంతో వేంపల్లె ఆర్కేవ్యాలీలో సమీరాకు సీటు లభించింది. సమీరాకు ట్రిపుల్ ఐటీలో సీటు రావడం పట్ల ప్రిన్సిపల్ నారాయణమ్మ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, బంధువులు, హర్షం వ్యక్తంచేశారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ 2023పై అవగాహన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక వేంపల్లె రోడ్డులోని మెప్మా కార్యాలయంలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 పై అవగాహన సదస్సు జరిగింది. మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, మెప్మా సీఓలు వసంత్‌రెడ్డి, ప్రజ్యోత్, శానిటరీ సెక్రటరీలు, మెప్మా ఆర్‌పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ జగన్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఎర్రగుంట్ల నగర పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటిస్థానంలో ఉండేలా ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలన్నారు. శానిటరీ సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తూ మెప్మా ఆర్పీలకు సహకరించాలని సూచించారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - వల్లూరు : ప్రజలందరూ జగనన్నసురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమలాపురం నియోజవర్గం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కోట్లూరు పంచాయతిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సేవలందించడమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు. జగనన్న సురక్షలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు కుల, ఆదాయ ,జనన ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకొని ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శంకర్రావు, ఎంపీడీవో జుబేదా, మాజీ జెడ్పిటిసి అబ్బిరెడ్డి వీరారెడ్డి, మండల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సురక్షలో సర్టిఫికెట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో జగనన్నా సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జగనన్నా సురక్ష కార్యక్రమం ద్వారా 11రకాల సేవలను ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారన్నారు. జగనన్నా సురక్ష కార్యక్రమంలో మంజూరైన సర్టిఫికెట్లు లబ్దిదారులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వార్డు ఇంచార్జ్ నూరీ, మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, డీఈ దస్తగిరి, కాకర్ల నాగశేశారెడ్డి, వైకాపా నాయకులు హిదాయత్, వడ్ల దాదాపీర్ పాల్గొన్నారు.

ష్...గప్ చుప్..!

- విస్తరిస్తున్న మట్కా మహమ్మారి
- పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లకు కరువు లేదు
- నూతన సీఐకి సవాల్‌గా నిలిచిన జూదాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గ్రామాల్లో ఎక్కడ ఏం జరుగుతుందో దృష్టి సారించండి ఆర్థికమోసాలు, రుణ యాప్‌ల ఆగడాలు, అసాంఘీక కార్యకలాపాలు.. ఇలా ఏం జరిగినా సరే పోలీసులకు తెలియాలి. భూ వివాదాలు, ఆర్థిక వివాదాలు ఉంటే అవి ఏ పరిస్థితులకు దారితీస్తాయో అంచనా వేయాలి. గ్రామాల్లో పటిష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి. గ్రామ, వార్డు మహిళా పోలీసులకు తమ పరిధిపై పూర్తి సమాచారం ఉండాలి..ఇది ప్రతి పోలీసు ఉన్నతాధికారుల సమీక్షా సమావేశాల్లో దొర్లే మాటలే. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో మోసాలు, వివాదాలతో పాటు అసాంఘీక కార్యకలాపాలు జోరుగానే నడుస్తున్నాయి. పారిశ్రామికవాడలా ఖ్యాతిగడించిన ఎర్రగుంట్ల ప్రాంతంలో చాపకింద నీరులా అసాంఘీక కార్యకలాపాలు పేట్రేగిపోతున్నాయి. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, గంజాయి అమ్మకాలు కొనసాగూనే ఉన్నాయి. ఎర్రగుంట్ల పట్టణంతో పాటు చిలమకూరు, పోట్లదుర్తి గ్రామాల్లో మట్కా బీటర్లు తమ కార్యకలాపాలు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. పేకాట రాయుళ్ల పట్టణ శివారు ప్రాంతాల్లో జూదాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. మండలంలోని అనేక ప్రాంతాల్లో శని, ఆదివారాల్లో పేకాట జోరుగా నడుస్తోందని పలువురు గుర్తుచేస్తున్నారు. ముఖ్యంగా పోట్లదుర్తి నుంచి ఎర్రగుంట్ల, చిలమకూరు వరకు రహస్య ప్రాంతాల్లో ఈ దందా కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ జూదాలలో ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన జూదరులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్లు సమాచారం. ఇక్కడ క్రికెట్ బెట్టింగ్ యధావిధిగా యువతను ఆర్థికంగా నష్టాల ఊబిలోకి నెడుతోంది. మట్కా, క్రికెట్ బెట్టింగ్ నిర్వహణ రూపుమార్చుకొని సెల్‌ఫోన్లు, ల్యాబ్‌టాప్‌లు, కంప్యూటర్లను ఇందుకోసం వినియోగించడం పరిపాటిగా మారింది. సెల్‌ఫోన్ల ద్వారా నగదు మొత్తాలను ఫోన్‌పే, గూగుల్‌పే కింద పంపడం జరుగుతోంది.

గత రెండేళ్లుగా: ఎర్రగుంట్ల ప్రాంతంలో గత రెండేళ్ల కాలం నుండి అసాంఘీక కార్యకలాపాలు రాజ్యమేలుతున్న దృశ్యం కనిపిస్తుంది. నిన్నమొన్నటి వరకు ఇక్కడ పనిచేసిన ఓ అధికారి ఈ తంతును పెంచి పోషించాడన్న ఆరోపణ బలంగా ఉంది. ఈ రెండేళ్లలో ఎవడు పడితే వాడు మట్కా, జూదం, బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించడం ఇక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. శుక్ర, శనివారాల్లో పశువుల అక్రమ రవాణా ఎర్రగుంట్ల మీదుగా బెంగుళూరుకు కొనసాగుతోంది. సదరు వాహనాలకు పశువులు కనిపించకుండా పూర్తిగా పట్టలు కట్టి గాలికోసం పై భాగాన రంధ్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవహారం ఇక్కడి కొంతమంది పోలీసు సిబ్బందికి ఆదాయ వనరుగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ ఉన్నతాధికారికి ప్రతి నెలా మామూళ్లు అందుతుండేవన్న ప్రచారం కూడా ఉంది. ఫలితంగానే వీటి రవాణా ఎర్రగుంట్ల మీదుగా యధేచ్ఛగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

నూతన సీఐకి సవాల్:

ఇక్కడి వ్యవహారాలు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వరయ్యకు సవాల్‌గా మారనున్నాయని పలువురు ప్రజాస్వామికవాదులు గుర్తుచేస్తున్నారు. అసాంఘీక కార్యకలాపాలు వేళ్లూనుకున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా నియమించడం కత్తిమీద సామేనని వారు అభివర్ణిస్తున్నారు. సీఐ ఈశ్వరయ్య క్షేత్రస్థాయిలోని లోపాలను గుర్తించి అసాంఘీక కార్యకలాపాల కట్టడికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే తప్ప ప్రయోజనం ఉండదని వారు సూచిస్తున్నారు. అలాకాకుండా మెతకవైఖరిని అవలంబిస్తే వాటిని నియంత్రించడం సాధ్యం కాదన్న వాదనను కూడా వారు వ్యక్తంచేస్తున్నారు.

ఈయస్ఐ, పియఫ్ కట్టని కెమికల్ ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కడప నగర పరిధిలో ఆర్టీసీ వర్క్ షాప్ దగ్గరలో ఉన్న మొత్తం కెమికల్ ఫ్యాక్టరీలలో ఏ ఒక్క ఫ్యాక్టరీలో కార్మికులకు ఈఎస్ఐ , పిఎఫ్ కట్టడం లేదని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అన్నారు. అధికారులు మామూళ్ళ మత్తులో ఉండి అటువంటి వారి మీద చర్యలు తీసుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. ఆర్టీసీ వర్క్ షాప్ దగ్గరలో మొత్తం ఇంచుమించు 15 కెమికల్ ఫ్యాక్టరీలు ఉంటే ఏ ఒక్క కెమికల్ ఫ్యాక్టరీలో కూడా ఈఎస్ఐపిఎఫ్ లు కార్మికులకు చెల్లించడం లేదన్నారు. కొన్ని వాటికైతే కనీసం ఫైర్ సేఫ్టీలు కూడా లేవన్నారు. కనీస వేతనాలు కూడా ఇచ్చే పరిస్థితి అక్కడ లేదన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించని కెమికల్ ఫ్యాక్టరీల పైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే మీ మీ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షు డు పాలగిరి శివ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీలో ఉషాకిరణ్ విద్యార్థులకు చోటు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కళాశాలలో వేంపల్లె ఉషా కిరణ్ పాఠశాల విద్యార్థులో చోటు లభించింది. కరస్పాండెంటు రమణారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి గుగ్గిల్ల శ్రీలక్ష్మి ఒంగోలు ట్రిపుల్‌ఐటీ, బొక్కసం విశ్వతేజ, కంతూరి యశస్విని, ఏటూరు పల్లవిలు ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యా రన్నారు. వీరి ఎంపిక పట్ల రమణారెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేశారు.

పురంధేశ్వరి నాయకత్వంలో పార్టీ బలోపేతం

విశాలాంధ్ర-పులివెందుల: బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఆ పార్టీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణంరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనరు భానుప్రకాష్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేశ్వరరెడ్డిలు స్పష్టంచేవారు. విజయవాడ బిజెపి కార్యాలయంలో పురంధేశ్వరికి గురువారం వారు అభినందన లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పార్టీని మరిం త పటిష్టంచేస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పార్టీ తరుపున తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రాగల రోజుల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని వారు వెల్లడించారు. నూతన అధ్యక్షురాలు పురంధేశ్వరి నాయకత్వకంలో మరింత శ్రమించి పార్టీ అధికారం చేపట్టే దిశగా అడుగులు వేస్తామని వారు పునరుద్ఘాటించారు.

ఉప్పులూరు గ్రామంలో టిడిపి భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర-జమ్మలమడుగు: పెద్దముడియం మండలంలోని ఉప్పలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో జమ్మలమడుగు తెలుగుదేశం ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్ర మంలో మొదటగా భూపేష్ రెడ్డి మైసూర్ అమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అపద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. ఈ ప్రభుత్వంలో, విద్యుత్ చార్జీలు బస్సు చార్జీలు, ఇంటి పన్నుభారీగా పెంచారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైకాపా నాయకులు ఎన్నికల హామీలను తుంగలో తొక్కారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇవ్వగలం ద్వారా నిరుద్యోగ భృతిని 3000 రూపాయలు ఇస్తామన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తారన్నారు. కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. పేదలను సంపన్నులను చేయడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమనారెడ్డి, ఉప్పులూరు గ్రామ నాయకులు శివరాం రెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రసాద్, గోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఈ పెళ్లాల గొడవేంటి బాబో: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్‌లో ఈ పెళ్లాల గొడవేంటి బాబబో అంటూ పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వైసీపీ, జనసేన పార్టీలు పెళ్లాల విషయంలో పోటాపోటీగా విమర్శలు ఎందుకు చేసుకుంటున్నారో అర్థంకావడంలేదన్నారు. రాష్ట్రంలో అనేక అవస్థలతో ప్రజలు సతమవుతున్నారన్నారు. వ్యవసాయం గిట్టుబాటుగాక ఒక వైపు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న వేంపల్లె మండలం అలవలపాడులో ఎద్దుల సాంబశివారెడ్డి అను రైతు అప్పుల బాధతాళలేక ఆత్మహత్య చేసుకోవడం ఒక ఉదాహరణ అన్నారు. మరోవైపు జగన్ అసమర్థ పాలన వల్ల విద్యావ్యవస్థ గాడితప్పిందన్నారు. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారిందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉండిపోవడం బాధాకరమన్నారు. వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలు, మిగతా స్థానిక ప్రభుత్వాలకు సహకరించక రాజ్యాంగేతర వ్యవస్థలుగా గ్రామ, వార్డు వాలంటీర్లు సచివాలయ వ్యవస్థలు ఏర్పాటు చేయడం 73,74 రాజ్యాంగ సవరణ చట్టాలను ఉల్లంఘిం చడమే అన్నారు. జాతిపిత గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్య వ్యవస్థకు తీవ్ర వ్యతిరేకమన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పబ్లిసిటి మాత్రమేనన్నారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థ వైఫల్యం చెందినట్టుగా ప్రభుత్వం అంగీకరించినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమం పేరిట ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయన్నారు. జగనన్న సురక్ష అనడం కంటే జగనన్న శిక్ష అంటే సరిపోతుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, రాఘవయ్య, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

కె వెలమవారిపల్లెలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని కె వెలమవారిపల్లె గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు సీఎం జగన్ అమలు చేశారన్నారు. పులివెందుల పట్టణ అభివృద్ధికి ప్రత్యేకించి రూ.1700కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. వార్డు సచివాలయ పరిధిలోని పొక్కుడుపల్లి, పోలేపల్లి, వెలమవారి పల్లి, జయమ్మకాలనీలో ఆధునాతన సాంకేతిక పరికరాలు కలిగి నూతనంగా నిర్మించిన అర్బన్‌హెల్త్ సెంటరును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2023 సంవత్సరంలో పులివెందులకు బెస్ట్ అవార్డు వచ్చేలా ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11రకాల ఉచిత సేవల ను అందిస్తోందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబరు దాసరి చంద్రమౌళి, నోడల్ అధికారి, పాల్గొన్నారు.



22వ వార్డు పరిధిలో: పట్ట ణ పరిదిలోని 22వ వార్డు పరిధిలో గురువారం కౌన్సిలర్ లక్ష్మీభార్గవి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భార్గవి వార్డు ప్రజలకు వివరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఎవరైనా ఉంటే వారిని గుర్తించి అర్హత ఆధారంగా సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ద్వారా 11 రకాల ఉచిత సేవలు అందిస్తుందని, వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైళ్లు ఆపకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం

విశాలాంధ్ర-కొండాపురం: బ్రిటీష్ కాలం నుండి కొండాపురం రైల్వేస్టేషన్ నందు నిలబడే రైళ్లు కోవిడ్ కారణంగా రైళ్ల రాకపోకలు ఆగిపోయాయి. రైళ్ల పునరుద్ధరణ తరువాత రైళ్లు నిలబడడం లేదని దీంతో నాలుగు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైళ్లు ఆపకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని తెలియజేస్తూ గురువారం రైల్వే అధికారులకు వినతిపత్రం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ నుండి వందలాది మంది ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తున్న అధికారులు రైళ్లు ఆపడం లేదని, ఈ విశయంపైన అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ నెలాఖరు లోపు రైళ్లు ఆపకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు, మానవహక్కుల సంఘం నాయకులు అరుణ్, కార్తీక్, ప్రసాద్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీలను దేవదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ మరియు బ్రహ్మంగారి మఠం దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజి, దేవదాయ శాఖ నంద్యాల ఇన్స్‌పెక్టర్ శశి, మేనేజర్ ఆచారి, దివంగత మఠాధిపతులు కుమారులు, భక్తులు, బ్యాంకు సిబ్బంది, వీఆర్వోలు, పోలీసుల మధ్య గురువా రం హుండీ లెక్కించగా వచ్చిన ఆదాయం 59,71290 రూపాయ లు, బంగారు 140 గ్రాములు, వెండి 10280గ్రాములు వచ్చినట్లు గా మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు భక్తులు సమర్పించుకున్న కానుకలను లెక్కించగా 59,71290రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మూడు నెలలకు వచ్చిన ఆదాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కాశీనాయన మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన చెన్నవరం, కొండపేట, బాలరాజు పల్లె, కే ఎన్ కొట్టాల,కోడిగుడ్లపాడు, చిన్నయపల్లె, వడ్డమాను, పిట్టిగుంట, ఆర్.సి.యం ప్రాథమిక పాఠశాల కొండరాజుపల్లె గ్రామాలలో చదువుతున్న బాల బాలికలు 500 మందికి 1500 నోటు పుస్తకాలు పోరుమామిళ్ల మండలంలోని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ఎల్. ప్రసాద్రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద పిల్లలకు కొంత చేయూతనివ్వాలని ఉద్దేశంతో ఎఫ్.సి. ఎన్. సంస్థ ద్వారా నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి టీడీపీని గెలిపిద్దాం : పుత్తా

విశాలాంధ్ర- చెన్నూరు : గ్రామాలు అభి వృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని అధికారం లోకి తీసుకురావాలని అప్పుడే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని కమలా పురం టీడీపీ ఇన్‌ఛార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొక్కరాయపల్లె గ్రామంలో భవిష్యత్‌కు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయడం మరిచిపోయిందని బటన్ నొక్కేందుకే పరిమితమయ్యారన్నారు. ఆ బటన్లు కూడా సరిగా పనిచేయడం లేదని సగం మంది లబ్దిదా రులకు మాత్రమే పరిమితమయ్యా యన్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీని గెలిపించి మన గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి, రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, సూర్యనారాయణ, మల్లి కార్జునరెడ్డి, నరసింహులు, రాంప్రసాద్, మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, కుంచం రామకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి సవాళ్లను స్వీకరిస్తున్నాం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిపై బహిరంగ చర్చకు తెలుగుదేశంపార్టీ సిద్ధంగా ఉంటుందని, ఇందు కు వైకాపా నాయకులు చేసిన సవాల్ను తాము స్వీకరిస్తున్నామని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంపీ సురేష్ పేర్కొన్నారు. గురువారం కడపలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముస్లిం మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిలానీబాషా, బెస్త సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ తో కలిసి మాట్లాడారు. 2014లో కడప నగరపాలక సంస్థ వైకాపా పరిధిలో ఉన్నప్పటికీ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టిసారించి సుమారు రూ.200 కోట్లతో కడప నగరాన్ని అభివృద్ధి చేశారన్నారు. వైకాపా అధికారంలోనికి వచ్చిన నాలుగున్నరేళ్ల కాలంలో కేవలం ఆర్ట్స్ కళాశాల రహదారి, రాజీవ్పార్కు రోడ్డు తప్ప ఎం చేశారో నగర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. చర్చకు మీ డిప్యూటీ సీఎం వస్తే మా నాయకుడు శ్రీనివాసరెడ్డి వస్తారని, మీరొస్తే మేము చర్చకు వస్తామని ఇందుకు వైకాపా నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి జియావుద్దీన్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి, నాయకులు జనార్ధన్, సురేష్, గడ్డం శీను, గోవర్ధన్, ఈశ్వర్రెడ్డి పాల్గొన్నారు.

చిన్న వయసులోనే మరణించడం అత్యంత బాధాకరం

విశాలాంధ్ర - మైదుకూరు: మైదుకూరు పట్టణానికి చెందిన శ్రీశైలం దేవస్థానం మాజీ డైరెక్టర్, సీనియర్ నేత కీర్తిశేషులు ధనపాల కుళాయిశెట్టి మనవరాలు ధనపాల యుగంధర్ కుమార్తె, నంద్యాలం పేట -2 సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కుమారి ధన పాల ప్రియాంక (27) మృతి అత్యంత బాధాకరం, దురదృష్టకరమని తెదేపా ఆవిర్భావ రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి లు తీవ్ర ఆవేదన వ్యక్తపరిచారు. గురువారం సాయంత్రం ప్రియాంక స్వగృహం వద్ద ఆమె మృతదేహం పై పూలమాలవేసి రెడ్యం సోదరులు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా



మనిషి తలరాతను మార్చేది చదువు

అమ్మఒడి చెక్కుల పంపిణీలో ఎంపి మిథున్‌రెడ్డి

విశాలాంధ్ర -మదనపల్లె: ఒక మనిషి తల రాతను మార్చడా నికి చదువుకు మాత్రమే సాధ్య మని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను బాగా చది వించాలని రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనపల్లె పట్టణంలోని టిప్పు సుల్తాన్ గ్రౌండ్ నందు మదనపల్లె నియోజకవ ర్గానికి సంబంధించి అమ్మ ఒడి మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి మాట్లాడు తూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తున్నారన్నా రు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. విదేశీ విద్య కార్యక్రమం ద్వారా మన దేశం కాకుండా ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవ డానికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. పేద పిల్లలు బాగా చదవాలనే మంచి ఆశయంతో అమ్మ ఒడి పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి ఏటా 15 వేల రూపాయలు తల్లుల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి డాక్టర్లు ఇంజ నీర్లు కావాలన్నారు. ఈ రోజుల్లో కార్పొరేట్ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం చదివించాలంటే నెలకు 10,000 రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని వీటన్నింటి దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చా రన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నేడు ఇంగ్లీషులో చాలా చక్కగా మాట్లాడుతున్నారన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, విద్యా కానుకలో యూని ఫామ్, పుస్తకాలను ఉచితం గా రాష్ట్ర ప్రభుత్వం అం దిస్తుం దన్నారు. ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద ఎత్తున విద్యకు ప్రాధాన్యత ఇవ్వలేదని, విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలకు ప్రతి ఏడాది 15వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. నాణ్యమైన విద్య, ప్రతి ఒక్కరికి ఉచితంగా అందజేయాలనే ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తోందన్నారు. సీఎం జగన్ గతంలో చెప్పిన ప్రతి మాటను అక్షరాలా నిజం చేసి చూపిస్తు విజయవంతగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నార న్నారు. అందులో భాగంగా అమ్మ ఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 15వేల రూపాయల నగదు జమ చేయడం జరుగుతూ ఉందన్నారు. మదనపల్లె నియోజకవర్గంలోని అర్హత కలిగిన తల్లులకు ఒక్కొక్కరికి రూ.15,000 వేలు చొప్పున 110290 మంది విద్యార్థుల తల్లులకు సంబంధించి రూ.165.44 కోట్ల రూపాయల మెగా చెక్కును విద్యార్థుల తల్లులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు జడ్పీ చైర్మన్ వాసు, ఏపీఎండిసి చైర్మన్ షమీం అస్లాం, మున్సిపల్ చైర్మన్ మనోజ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జింక చలపతి, ఆర్డీవో మురళి, డీఈవో పురుషోత్తం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఇంటి స్థలాలు ఇస్తాం: ఎంపీ:

మదనపల్లి మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పట్టణ ప్రజల మలమూత్రాలు శుభ్రం చేస్తూ సొంత ఇంటి స్థలాలు లేక అద్దె ఇంట్లో నివాసముంటున్న పారిశుద్ధ్య కార్మికులకు ఇంటి స్థలాలు పట్టాలు ఇవ్వాలని గురువారం రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డిని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంపీ మిథున్ రెడ్డి స్పందిస్తూ కార్మికులందరికీ ఇంటి స్థలాలు ఇచ్చేందుకు పూర్తిగా బాధ్యత వహిస్తానని, అందరికీ ఇంటి స్థలాలు కచ్చితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఎంపీకి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏపీ మున్సి పల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వరి సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవా, నాగరాజు, శంకర, రాము,రమణమ్మ, నాగేశ్వరి ఉన్నారు.

టీబీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర వ్యాప్తంగా కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న టీబీ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయా లని గురువారం విజయవాడలో రాష్ట్ర టీబీ ఉద్యోగులు అన్నమయ్య జిల్లా టీబీ ఉద్యోగుల ప్రెసిడెంట్ జయప్రకాశ్ ప్రకాష్ ఆధ్వర్యంలో లో రాష్ట్ర డిప్యూటీ సీ ఎం అంజాద్ బాషా, కడప జిల్లా జడ్పీ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి, కర్నూల్ ఎంఎల్ఏ హాఫీజ్ ఖాన్, ఎం ఎల్ సీ రామ సుబ్బారెడ్డి లకు విజయవాడ లో కలిసి టీబీ ఉద్యోగ స్థులను రెగ్యులర్ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా టీ బీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి జయప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 20 సంవత్సరాలుగా వెయ్యి మందిని పైగా కాంటాక్ట్ పద్ధతిలో పనిచేయడం జరుగుతోందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అపోయింట్మెంట్ ఉందని, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టీబీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనయ్య, రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర, ప్రభాకర్, శంకరయ్య పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో ఆశాజనక దిగుబడులు

విశాలాంధ్ర-గాలివీడు: వేరుశనగలో విత్తనశుద్ధితో ఆశాజనక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవ సాయ అధికారి ఎమ్.మురళీధర్ పేర్కొన్నారు. గురువా రం మండలంలోని గోపనపల్లె గ్రామంలో రైతులకు పొలంబడి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ పంటలో సాగు బడి ఖర్చులు తగ్గించి,దిగుబడి పెంచడమే పొలం బడి ముఖ్య ఉద్దేశమన్నారు.అందులో భాగంగా విత్తనశుద్దిలో పాటించవలసిన మెలుకువలు, కంచెపంట, ఎరపంటలు, పక్షి స్థావరాలు,మిత్రపురుగుల సంరక్షణపై అవగాహన కల్పించారు.అలాగే ఖరీఫ్ లో పంటసాగు, పురుగుల మందులు వాడకం వలన రైతులకు కలిగే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఈకార్యక్ర మంలో వ్యవసాయ సిబ్బంది,వివిఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-పీలేరు: పట్టణంలోని చరిత్ర కలిగిన నెహ్రూ వీధిలో ఉన్న మెయిన్ పాఠశాల విద్యా ర్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయ్యా రని పాఠశాల ప్రధానో పాధ్యా యులు సురేందర్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో తమ విద్యార్థులు ఉదయ్ వెంకట్ 583/600, రెహనాకు 564/600 మార్కులు వచ్చాయని దీంతో ట్రిబుల్ ఐటీకి ఎంపిక అయ్యారని ఆయన తెలిపారు. తమ పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మెరుగైన విద్య నాణ్యత గల విద్యను తమ పాఠశాలలోని అధ్యాపకులు ఎస్టీయూ నాయకులు పోతంశెట్టి రమేష్ తో పాటు అందరి అధ్యాపకుల యొక్క కృషి ఫలితమేనని పేర్కొన్నారు.

ప్రజలకు 100% వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రజలకు 100% వైద్య సేవలు అందించాలని జిల్లా ఇ మునైజేషన్ అధికారి ఉషశ్రీ తెలిపారు. గురు వారం సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశా రు. అనంతరం ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రజలు వ్యాధి నిరోధక టీకాలను సక్రమంగా పంపిణీ చేశారా లేదా రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి రావల సిన మందులు వైద్య సిబ్బంది అందించాల్సిన సేవలు రికార్డుల పరిశీలించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో మాతా శిశు మరణాలను తగ్గించేందుకు గర్భవతులకు అంది స్తున్న వైద్య సేవలపై గర్భవతులకు నెలవారి అందిస్తున్న టీకాలపై ఆరా తీశారు .ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వైద్య పరీక్షలు గురించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ నారాయణ, వైద్య అధికారి లక్ష్మీప్రసన్న, పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: విద్యాభి వృద్ధికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం సంబే పల్లె మండలం నాగిరెడ్డి గారిపల్లె గ్రామంలోని పోతువాండ్లపల్లె లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవన ప్రారం భోత్సవంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులతో శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి సరస్వతి, మాజీ సర్పంచ్ వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు.

వాలంటీర్లను విమర్శించే స్థాయి పవన్ కళ్యాణ్‌కు లేదు

విశాలాంధ్ర- రామాపురం : వాలంటీర్లను విమర్శించే స్థాయి పవన్ కళ్యాణ్ కు లేదని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార కార్య దర్శి జాకీర్ హుస్సేన్ అన్నా రు. మండలంలోని నీలకంఠ రావుపేటలో గురువారం వాలంటీర్లతో కలిసి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఫోటో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కరోనా పరిస్థితులలో కూడా వాలంటర్లు బేధాలు లేకుండా ఎంతో సేవ చేశారని వారి సేవలను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు వాలంటీర్లను కొనియాడారని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల లో వాలంటరీ వ్యవస్థ వైపు మొగ్గు చూపుతున్నా యని ఆయన అన్నారు. జగనన్న ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన అన్ని రకాల హామీలను 95% పైగా హామీలు అమలు చేశారని దీంతో ఏ సర్వే చూసిన 2024 లో కూడా ఎన్ని కూటములు ప్రతిపక్షాలైన అధికారం వైసీపీకే దక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు. జనసెన పార్టీ అధినేత ఉన్న ఒక చోట కూడా గెలవలేని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు ఇలియాస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసిపి మహిళా సర్పంచ్‌పై టీడీపీ దాడి

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని గోవిందంపల్లి గ్రామపంచాయతీ వైసిపి మహిళా సర్పంచ్ నూకరాజు లక్ష్మీదేవి పై దాడి చేసిన టిడిపి నాయకుడు కంపరాజు నరసింహారాజును ను అరెస్టు చేసి తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని సర్పంచి నూకరాజు లక్ష్మీదేవి పేర్కొన్నారు. గురువారం ఉదయం పాత్రికేయుల సమావేశం ఏర్పా టు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సర్పంచ్ ఫిర్యాదు చేసినా దాడి చేసిన నరసింహారాజును అరెస్టు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అరెస్ట్ చేసి తనకు తన భర్తకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకుని ఇంటి దారిలో వస్తున్న తన భర్త గుండాలయ్యను దౌర్జన్యంగా అడ్డగించుకొని అసభ్యం గా తలెత్తుకొని తిరగలేని విధంగా తప్పుడు మాటలు తిడుతూ కొట్టడానికి ప్రయత్నించే సమయంలో అడ్డం తీయడానికి వెళితే మహిళ అని కూడా చూడకుండా నోటికి ఎట్ల వస్తే అట్లా మాట్లాడి కించపరిచారని కన్నీరు మున్నీరుగా విలపించింది. జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, గోవిందంపల్లి ఎంపిటిసి జగదాభి రమేష్ రాజు, ప్రముఖ వైసిపి లీడర్లు తదితరులు పెద్ద ఎత్తున రావడంతో కార్య క్రమం విజయవంతమైంది. దీంతో టిడిపి నాయకులకు దిగుడు పడక అనవసరంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడి దాడులకు దిగి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న గోవిందంపల్లి పంచాయతీలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న నరసింహారాజు పై కఠిన చర్యలు తీసుకొని తమ కుటుంబానికి రక్షణ కల్పించి ఆదుకోవాలని కోరారు.లేని పక్షంలో తనకు జరిగిన అన్యాయాన్ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష, ఎస్పీ గంగాధర్ రావు దృష్టికి తీసుకుపోతామన్నారు.

మీ సమస్యలు ఏమిటో చెప్పండి పరిష్కరిస్తాం : ఎంపిడిఓ

విశాలాంధ్ర - వీరబల్లి : మీ సమస్య లు ఏమిటో చెప్పండి మేము పరిష్క రిస్తాం అని ఎంపిడిఓ మల్లీశ్వరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం లో భాగంగా గురువారం మండల కేంద్రం లోని పలు వీదుల్లో తిరిగారు. ఈ కార్యక్రమం లో ఆమె మండల వైసీపీ నాయకుడు గాలివీటి. వీరణగిరెడ్డి తో కలసి వీది లైట్లు ను ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామం లోని మురికినీటి కాల్వలను పరిశీలించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మీ సమస్యలు ఏమిటో చెప్పండి మేము తీరుస్తాము అని అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం అనేది ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పలాలు ఇంకా ఎవరికైనా అందక ఇబ్బంది పడుతూ ఉంటే అలాంటి వారికోసం ఈ జగనన్న సురక్ష అన్నారు. ముఖ్యంగా కుల, ఆదాయ, రేషన్, ఆధార్, ఫ్యామిలీ మెంబెర్స్, జనన,మరణ ధృవకరణ పత్రాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రా రెడ్డి పంచాయతీ సెక్రెటరీ చంద్రుడు, ఎంపిడిఓ ఆఫీస్ సబ్బంది వార్డు మెంబర్ నార్జల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రహదారిలో నిలిచిన వర్షం నీరు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని జగడం పల్లి ప్రధాన రహదారిలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి వర్షం నీరు అంతా రహదారిపై నిలిచి పోయింది. దీంతో పాద చారులు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థు లు, వాహనదారు లు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. అనేక మార్లు అదికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. వర్షం కురిసిన ప్రతి సారి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి జగడంపల్లి ప్రధాన రహదారిలో వర్షం నీరు నిలవకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు వరం

విశాలాంధ్ర-రామాపురం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ వరం లాంటి దని మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని నిలకంఠరావు పేట. హసనాపురం గ్రామంలోని పప్పి రెడ్డి గారి పల్లి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం ఆ గ్రామ సర్పంచ్ లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నీలకంఠరావుపేటలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారి సారధ్యంలో ప్రజల ముంగిటికే సేవలు అందించడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి , మండల ప్రత్యేక అధికారులు సుస్మిత. ఇన్ ఇన్చార్జి తాసిల్దార్ అరవింద కిషోర్ .ఎంపీడీవో హైదర్ వల్లి ఈవో పి ఆర్ డి ఉషారాణి. ఏపి ఎం దేవ సేన. సర్పంచ్ ఆంజనేయులు మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు పటాన్ ఆయుబ్ ఖాన్ అజమ్ మాజీ ఎంపీపీ నక్క నారాయణ, నసిరిన్ సుల్తానా, జాకీర్ హుస్సేన్, సహదేవరెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాం సుబ్బారెడ్డి, సిరాజ్, ఇంతియాజ్, రషీద్, న్యాయంతుళ్ళ, మహేష్, శ్రీనువా సులు, దర్భర్, అబ్దుల్ పంచాయతీ సెక్రటరీ మధుసూదన్ రెడ్డి. ఒబులమ్మ. వీఆర్వో నర్సింహులు, సచివాలయ సిబ్బంది,వాలంటరీలు,ప్రజలు పాల్గొన్నారు.

అన్యక్రాంతమైన భూమిని కాపాడుకుంటాం

విశాలాంధ్ర -గుర్రంకొండ: గాలివీడు రోడ్డు ప్రక్కల ఉన్న షంషీర్ష వలి దర్గా భూమిని సంఘసముద్రం కు చెందిన కొంతమంది ముస్లిం సోదరులు దౌర్జ న్యంగా దర్గా భూమిలో కూసాలు నాటి కంచవేశారని, అన్నాకాంతమైన దర్గా భూమిని కాపాడుకుం టామని వక్క బోర్డ్ ఇన్స్పెక్టర్ తెలిపారు . అలాగే దర్గా ముతవల్లి కాలేశామస్తాన్ మాట్లాడుతూ తాత లాలఖాన్ మరియు కుమారుడు దస్తగిరి సాహెబ్ కాలం నుంచి మూడు తరాల నుంచి షంషీర్ష దర్గా ముత వల్లిలుగా ఆలన పాలన దీపారాధన చేస్తున్నామని ప్రతి సంవత్సరం గ్రంథం ఉరుసు ఉత్సవాలు అన్నదాన కార్యక్రమాలు భారీ ఎత్తున చేపడుతున్నామన్నారు . దర్గా యొక్క మురుమత్తుల సైతం తమ సొంత నిధులతో నిర్మించామన్నారు. తమ పూర్వీకులు వారసులుగా దర్గా యొక్క భూమి లో వ్యవసాయం చేస్తున్నా మని సంబంధించిన దర్గా భూమిలో కూసాలు నాటుతుంటే అడ్డుపోగా తమపై దౌర్జన్యం చేశారన్నారు ఉన్నది ఈ విషయంపై తహసిల్దార్ ఖాజాబీని ఫిర్యాదు చేశామని తక్షణమే దర్గా భూమిని అధికారులు కాపాడాలని విన్నవించారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎం గంగాధర్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐటియుసి కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికు లపై పెద్ద మొత్తంలో జరిమానాలు విధించడానికి తీసు కొచ్చిన జిఒ 21ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి కార్మికుడికి వాహన మిత్ర అమలు చేయా లన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయిం చాలన్నారు. 14వ తేదీ శు క్రవారం రాజంపేట ఆర్టీఒ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని ఆటో కార్మికులు విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

భగవద్గీత పుస్తక వితరణ

విశాలాంధ్ర-గాలివీడు: సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా గాలివీడు ఆలయాల అభివృద్ధి కమిటీ మత త్రయ ఏకాదశి రోజున ఆలయాలలో భగవద్గీత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినదని కమిటీ సభ్యులు తెలియచేశారు.తొలి దశలో దేవాలయాలకు 108 పుస్తకాలను పంపిణీ చేయ బోతున్నట్టుగా తెలిపారు.అలాగే భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని గడప గడపకు తీసుకువెళ్లనున్నట్టు కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈకార్యక్రమంలో చంద్ర శేఖర్ రెడ్డి, వెంకటేష్, కిరణ్ కుమార్ , సురేంద్ర,ఈశ్వరయ్య,కోంగా రామ మూర్తి, వీరా రెడ్డి, బ్రంహానంద రెడ్డి, జయరామి రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, రామ కృష్ణా రెడ్డి, చెంద్రాయుడు, జగదీష్ , ఆంజినేయులు పాల్గొన్నారు.

అభిమానాన్ని చాటుకున్న నల్లారి అభిమానులు

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి మాజీమంత్రి,ఎమ్మెల్యే స్వర్గీయ నల్లారి అమరనాథరెడ్డి 37వ వర్ధంతి సందర్భంగా గురువారం కలికిరి పట్టణంలోని,రైతు మార్కెట్ యార్డ్ దగ్గర స్వర్గీయ నల్లారి అమరనాథ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దివంగత అమర నాథరెడ్డి సమాధిని సందర్శించి నివాళులర్పించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు కిషోర్ కుమార్ రెడ్డితో కలిశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర బిసి నాయకులు పురం రామ్మూర్తి,పీలేరు పట్టణ అధ్యక్షులు దళవాయి సురేష్ కుమార్ రెడ్డి, (కంచిసూరి)మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, సుబ్బయ్య,ఖాజాపీర్,రాజంపేట పార్ల మెంట్ బిసి కార్యవర్గ సభ్యుడు గాండ్ల విజయ్ కుమార్,డి చంద్రశేఖర్ రెడ్డి,కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి. షామియాన జయన్న, మురళీ మోహన్,మైనార్టీ నాయకులు ఖాదర్, హనీఫ్,ఛాన్బాషా, షౌకత్, శేఖరన్న, వెంకటరమణా, నాయక్, రహంతుల్లా, అబీద్,తదితరులుపాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర- రాజంపేట : కడప రీజనల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ అధికారి షేక్ మాసూమ్ భాష ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ విభాగపు అధికారులైన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.రామకృష్ణ, వ్యవసాయ అధికారి ఇ.బాలగంగాధర్ రెడ్డి, ఏ.ఈ.ఈ కిషోర్, రాజంపేట మండల వ్యవసాయ అధికారిని రాజకుమారి లు గురువారం తాళ్లపాక, మదన గోపాలపురం రైతు భరోసా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా రైతు భరోసా కేంద్రాలలో వాతావరణ సమాచా రాన్ని,. మార్కెట్ ధరలను తెలియపరచే కియోస్కులను, ఆర్బికేలకు ప్రభుత్వం అందించిన ఇతర పరికరాలను, గ్రంథాలయము, గోదాము లను తనిఖీలు చేశారు. ఆర్.బి.కెలలో రైతులకు సరఫరా చేసిన విత్తనాలు, ఎరువులు, ఈ క్రాపింగ్ నమోదు, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆర్.బి.కె ల ద్వారా వైయస్సార్ యంత్ర సేవ పథకం కింద ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు అందజేసిన యంత్ర పరికరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కడప రీజనల్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి షేక్ మాసుమ్ బాష మాట్లాడుతూ తనిఖీలలో రైతు భరోసా కేంద్రాలలో గుర్తించిన విషయాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

పీలేరు టీడీపీ నాయకురాలి మృతికి నల్లారి నివాళి

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు అగ్రహారం పంచా యతీ యనముల వారిపల్లి వార్డు మెంబర్ హేమలత 35 ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమనితెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గబాధ్యులునల్లారికిషోర్ కుమార్రెడ్డి అన్నారు. అగ్రహారం పంచాయతీ టీడీపీ నాయకులు సమాచారం అందించడంతో ఆయన గురువారం ఏనుముల వారి పల్లికి చేరుకొని హేమలత మృతుదేహానికి నివాళులర్పించారు.వార్డు మెంబర్ హేమలత మృతి పార్టీకి తీరని లోటుఅంటూ ఆయన కొనియాడారు.ఆమె ఆత్మకుశాంతి చేకూరాలని అన్నారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మీకు మీకుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ సహాయ,సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్ అమరనాథ రెడ్డి,యల్లెల రెడ్డెప్పరెడ్డి,బొజ్జిరెడ్డి,జనార్దన్ రెడ్డి,మునిరెడ్డి, రాజారెడ్డి. పలువురు టీడీపీ నాయకులు సంతాపం తెలియ జేశారు.

నూతన షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణ కేంద్రంలోని తిరు పతి రోడ్డులో ఉన్న టువంటి సాయి ఆటోమొబైల్స్, హీరో షోరూం యాజమా న్యం పతకమూరి బ్రదర్స్ రవికుమార్ మరియు సుబ్రహ్మణ్యం చౌదరి గార్ల ఆహ్వానం మేరకు నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా పాల్గొని ముందుగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు. అనంతరం చమర్తి జగన్ రాజు ను షోరూం యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట యువ నాయకులు హరినాథ్ రెడ్డి,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్,శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా వి.గోవర్థన, ఎ. పద్మజ మరియు ఎ.తేజశ్రీ పేరు మీద డాక్యుమెంట్ నెం.3750/2022 నమోదిత ప్రధాన పత్రం, సర్వే నెం: 511/1 , 117.11 చదరపు గజాలు గల భూమి సైనిక్ నగర్, కడప రోడ్, పీలేరు నందు కలదు. దీనిపై పైవారు యాక్సిస్ బ్యాంకు నందు లోను కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల 7 దినములలోపు బ్యాంకు వారిని సంప్రదించ గలరు.

టి సందీప్ కుమార్
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ శాఖ అధికారి
కడప రోడ్, పీలేరు - 517214
సెల్ నెంబర్ :-9553335471.

స్కాలర్‌షిప్‌కు 'మిట్స్' విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కురబలకోట : అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసిఎ చదువుతున్న విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్లు అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఎంసిఎ మొదటి సంవత్సరం చదువు తున్న జయశ్రీ, శోభరాణిలకు జాతీయ స్థాయి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్లు వచ్చి నట్లు తెలిపారు. జయశ్రీకి రూ. 59,100లు, శోభరాణికి రూ.57,100 అందించినట్లు తెలిపారు. స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎ.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, డాక్టర్ నవీన్ కుమార్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ సమీనా, మౌలాలిలు అభినందనలు తెలిపారు.

డిజిటల్ బోధనపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-కురబలకోట : స్థానిక మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో డిజిటల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీపై జిల్లాలో పనిచేస్తున్న టీచర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రము లోని టీచర్లకు డిజిటల్ ఎడ్యుకేషన్‌పై అవగాహన కోసం కొన్ని ఇంజినీరింగ్ కళాశాలలో శిక్షణా తరగతులను నిర్వస్తుడటంలో భాగంగా మిట్స్ కళాశాలలో ఈ కంటెంట్ పై శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ప్రభు త్వం ఇచ్చిన అవకాన్ని బాధ్యతగా తీసుకొని ఈనెల 15వ శిక్షణా కార్యక్రమాన్ని జరుపుతామన్నారు. ఇందులో బైజూస్ యాప్ ఎలా వాడాలి, స్మార్ట్ టీవిలు వాడకం, ఐఎఫ్‌ఎస్ వాడకం గురించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. టీచర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్య క్రమంలో ఎంఇఒలు ద్వారకానాథ్, శ్రీనివాసులు, శిక్షకులు భాస్కర్, జి.శ్రీని వాసులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో జాతర : సిఐ

విశాలాంధ్ర-కలికిరి : గ్రామదేవత ఎల్లమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి ప్రజలందరూ సహకరించాలని సిఐ సురేష్ కుమార్ కోరారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న ఎల్లమ్మ జాతర సందర్భంగా ఏర్పాట్లను ఎస్ఐ రహీముల్లాతో కలసి పర్యవేక్షించి ఆలయ ధర్మకర్త అశోక్ రెడ్డితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్డుకు ఇరువైపులా దూరంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలని, దర్శనానికి క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలు, ఆలయ సిబ్బంది సహకరించాలని కోరారు. రెండు రోజులు పాటు సోమల రోడ్డుకు వెళ్లే వాహనదారులు సంత గేటు రెడ్డివారిపల్లి మీదుగా పాత సాయిబాబా గుడి నుంచి వెళ్లాలని సూచించారు. రైల్వేశాఖ అధికారుల నుంచి అనుమతి కోసం చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతాప్కుమార్‌రెడ్డి గుట్టపాలెం సర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పివిసి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంగా సావిత్రి

విశాలాంధ్ర-వాల్మీకిపురం : వాల్మీకిపురం పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా సావిత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సావిత్రి ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరనాథరెడ్డి, రవీంద్రారెడ్డి, నాగరాజ పాల్గొన్నారు.

అతివేగం ప్రమాదకరం : ఎస్ఐ

విశాలాంధ్ర-కలికిరి : అతివేగం అత్యంత ప్రమాదకరమని ఎస్ఐ రహీముల్లా వాహన దారులకు సూచించారు. పట్టణంలో పోలీసులు రోజూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నా, కొంత మంది యువత తమ వాహనాలను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ, తమ ప్రాణాలతో పాటు అమాయకుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలలకు ఎటువంటి పరిస్థితిల్లోనూ వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వ కూడదని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపకూడదని చెప్పారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత భాధ్యతతో మెలగాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, వింత శబ్దాలతో ద్విచక్రవాహనాల్లో తిరిగి ఇతరులకు ఇబ్బంది పెడితే క్రిమినల్ కేసులు బనాయిస్తామని స్పష్టం చేశారు.

వృక్షాలతోనే వాతావరణ సమతుల్యం

విశాలాంధ్ర-కలికిరి : వృక్షాలతోనే వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని సిఆర్పిఎఫ్ ఐజి అజయ్ భర్దన్ అన్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో పాలెం కొండ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ చెట్లు అధికంగా ఉండడం వలన వాతావరణంలో సమతుల్యంగా ఉండి ప్రకృతి మానవాళికి సహకరిస్తుందని, తద్వారా మానవుని జీవన విధానం సానుకూలంగా సాగిపోతుందని తెలిపారు. మారుతున్న కాలం ప్రభావంతో పరిశ్రమలు, వ్యవసాయం పేరుతో చెట్లను అడవులను నరికివేసి మైదానాలుగా మారుస్తున్నారని, దాని వల్ల మానవాళికి ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. ఆ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల ప్రకృతి మానవునికి సాను కూలంగా మారుతుందని తెలిపారు. వృక్షాలను రక్షిస్తే అవి మనలను రక్షిస్తా యని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు.

వైభవోపేతంగా ఎల్లమ్మ జాతర

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ అమ్మవారి జాతర అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. ఆలయ ధర్మకర్త రెడ్డివారి అశోక్ కుమార్‌రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారికి సారే సమర్పించారు. అనంతరం జాగరణ అమ్మవారి కథా కాలక్షేపంతో భక్తులు అమ్మవారిని భక్తి శ్రద్ధలతో స్మరించుకున్నారు. ఆదివారం అమ్మవారి ఊరేగింపు, సిద్ధ పూజ మధ్యాహ్నం బోనాలు సమర్పించి మొక్కుబడి ఉన్న భక్తులు రాత్రి చాందిని బండ్లును కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. సోమవారం ఉదయం నుండి అమ్మవారి సర్వదర్శనం, రాత్రి లంకా దహనం, పుష్ప పలికి కార్యక్రమాలు అత్యంత వైభవ వేతంగా నిర్వహిస్తారు. ఫార్వేట్ ఉత్సవము, కల్లిపాటుతో అమ్మవారి జాతరను వైభవంగా ముగిస్తారు. కార్యక్రమంలో జిల్లా నుంచి అన్ని ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అవ్వాలని ఆలయ ధర్మకర్త అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు.

దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-కలికిరి : దేశాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడమే మన్ కీ బాత్ ముఖ్య ఉద్దేశ్యమని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ పాండురంగ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డాక్టర్ జిఎస్. పాండురంగ మాట్లాడుతూ ప్రతినెల చివరి ఆది వారం ఉదయం 11 గంటలకు దేశ అభివృద్ధిపై ప్రజలతో తమ అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. రేడియో ద్వారా కేంద్ర ప్రభుత్వ పనితీరుతో పాటు దేశంలో పలువురు ప్రముఖుల గొప్ప తనం గురించి ప్రస్థావిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కెవికె శాస్త్ర వేత్తలు, రైతులు, వ్యవసాయ పాలిటెక్నిక్, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో చెత్త సంపదను సృష్టించండి : డిపిఒ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: మండలంలోని అన్ని పంచాయతీల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సంపదను సృష్టించాలని అన్నమయ్య జిల్లా డిపిఒ ధనలక్ష్మి అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లి, జర్రావారిపల్లి పంచాయతీల్లో పర్యటించి, చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జర్రావారిపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాద పూర్వకంగా నడు చుకుంటూ, వారికి అవసరమైన సేవలు అందించాలన్నారు. గ్రామాలు పచ్చధనం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపదను సృష్టించడం వలన పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ షబ్బీర్ అహ్మద్, ఇఒపిఆర్డి శకుంతల, పంచాయతీ సెక్రటరీ అశ్విని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ విలేజీ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకుందాం

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి వై. ఎస్.అర్. విలేజీ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకుందామని అన్నమయ్య అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి. ఎమ్.ఓ.)డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. గురువారం డాక్టర్ లోక వర్ధన్ మండలం లోని మెడికుర్తి పి.హెచ్.సి పరిధి లో గలా కలికిరి 1 వై. ఎస్.ఆర్. విలేజీ క్లినిక్ ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ డాక్టర్ వై. ఎస్.ఆర్.విలేజీ క్లినిక్ లలో ఓ.పి.సంఖ్య పెంచాలని గ్రామ వాలేంటీర్లు, ఆశాకార్యకర్తలు ద్వారా వై. ఎస్.ఆర్ విలేజీ క్లినిక్ ద్వారా అందించు సేవలు గురించి ప్రతీఇంటికిసమా చారంఅందించాలని కోరారు.ప్రతివై.ఎస్.ఆర్.విలేజీ క్లినిక్ లో 67 రకాల మందులు 14రకాలపరీక్షలుఅందుబాటులో ఉన్నాయని వీటిల్లో బి.పి,షుగర్ ,మలేరియా,డెంగీ ,హెచ్.బిపరీక్షలు ఉన్నాయని తెలిపారు.అనంతరం రికార్డ్సుపరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్. పావని, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో మ్యాజిక్ బస్సు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణం నందు మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో జరిగే యాక్టివిటీ బేస్డ్ స్కిల్స్ లైఫ్ స్కిల్స్ అనేటువంటి కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఏడి ప్రసాద్ బాబు ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ గురించి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుం దని చెప్పారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శివ భాస్కర్, ఎస్ఆర్జి లు అయినటువంటి శ్రీదేవి మేడం నాగేశ్వరావు రమేష్ బాబు జిలాని భాష లైఫ్ స్కిల్స్ పైన డిఆర్జీలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డైట్ కళాశాల ఆవరణముందు నిర్వహించడం జరిగింది. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా సెలెక్ట్ కాబడినటువంటి 50 పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ప్రతి పాఠశాల నుండి ఒక యాక్టివిటీ టీచర్ను ఈ శిక్షణ కార్యక్రమానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమ మానిటరింగ్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం ఉన్నారు. ఇందులో వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు రమేష్ బాబు, వీరాంజనేయులు, రెడ్డయ్య, వెంకటరాజు, జగదీశ్వరయ్య, లలితమ్మ, మనోహర్ రెడ్డిలు పర్యవేక్షించారు.

విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలి

- ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్ట్ ఆఫీసర్ శేషగిరి బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల ఆరోగ్య విషయం పట్ల శ్రద్ధ చూపాలని రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం శేషగిరి బాబు తెలియజేశారు. గురువారం సంబేపల్లి ప్రాథమిక పాఠశాల, అంగ న్వాడి కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు రక్తహీనత టాబ్లెట్లు,(ఐరన్ పోలిక్ టాబ్లెట్స్) సక్రమమైన సమయంలో విద్యార్థులకు అందిస్తు న్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్య విషయం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యుడు నాగేశ్వర్ నాయక్ ఉపాధ్యాయులు రెడ్డయ్య రాజు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పైన మహిళలు దృష్టి పెట్టాలి

జిల్లా డిఆర్‌డి ఏపిడి సత్యనారాయణ

విశాలాంధ్ర-రామాపురం: డ్వాక్రా సంఘాలు బ్యాంకు నందు అప్పులు తీసుకొని ఆ డబ్బును వృధా చేయకుండా ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమానికి ఖర్చు పెట్టుకుంటే చాలా మంచిదని అన్నమయ్య జిల్లా డిఆర్డిఏ పిడి సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయాన్ని ఆయన గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లావ్యాప్తంగా 30,416 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని అందులో 2600 సంఘాలు ఏనుగుబడి ఉన్నాయని తెలిపారు. సంఘాలను బట్టి రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. లక్ష రూపాయల నుంచి 20 లక్షల వరకు సంఘాలకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. రామాపురం మండలంలో 737 సంఘాలు ఉన్నాయని ఆసరా కింద సంఘ సభ్యులకు మూడు కంతులు సంఘ సభ్యుల ఖాతా లో జమ చేయడం జరిగిందని నాలుగవ కంతు జనవరిలో వేయడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో హౌసింగ్ ఇల్లు కట్టుకునే దానికి డ్వాక్రా సంఘాలలో ఉన్న 68 వేల మంది సభ్యులకు ఒకరికి రూ 30 నుంచి 35వేల రూపాయలు వరకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాంకు నందు అప్పు తీసుకున్న మహిళలు ఆయా సంఘాల సభ్యుల ఖాతాల్లో నెల నెల జమ చేయాలన్నారు. రుణాలు తీసుకున్న ప్రతి సంఘ సభ్యురాలు కంతులు సక్రమంగా కట్టుకోవాలి అన్నారు. జిల్లాలో కురభలకోట మండలంలోని కొన్ని సంఘాలు చింతపండు ప్రాసెసింగ్ మరో కొన్ని సంఘాలు బొమ్మలు తయారు చేసే పరిశ్రమలు ఉన్నాయన్నారు. బ్యాంకు నందు అప్పు తీసుకున్న ప్రతి సంఘాలు బలోపేతానికి ప్రతి మహిళ సభ్యులు సక్రమంగా బ్యాంకులో డబ్బులను సక్రమంగా కట్టాలన్నారు. సంఘాలను అభివృద్ధి ఏ విధంగా చేయాలని దాని పైన ఆ సంఘ సభ్యులు అందరూ దృష్టి పెట్టలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు సత్యానందం. దేవసేన. సీసీలు పాల్గొన్నారు.

తెల్ల దోమలను నివారిద్దాం

విశాలాంధ్ర-కలికిరి : మండలంలోని వంకగడ్డపలిలో టి రాచయ్య కొబ్బరితోటను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వై.పీరు సాహెబ్, ఎడిఎ ఎంవి.శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారున మాట్లాడుతూ జిల్లాలో సాగు చేస్తున్న ఉద్యాన పంటలైన కొబ్బరి, సీతాఫలం, అల్లనేరేడు, మామిడి తోటలో ఈ మధ్యకాలంలో సర్పిలాకార అనే తెల్లదోమ ఉద్ధృతి ఎక్కువగా ఉందన్నారు. ఆశించిన మొక్కల భాగాలైన ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకుల పసుపు రంగు మారడం, ఉధృతి ఎక్కువైనప్పుడు మసి తెగులు ఆశించి ఆకులన్నీ ఎండిపోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు సర్పిలాకార తెల్ల దోమల్ని మొదట దశలోని గుర్తించి జీవనయంత్రం పద్ధతులను అవలంబించి నివారణ చేయవచ్చునని అన్నారు. పసుపు రంగు జిగురు అట్టలు చెట్లకు అమర్చడం, వేప నూనె 1500 పిపిఎం రెండు మిల్లీలీటర్ లీటర్ నీటి కలిపి పిచికారి, ఐసోరియ ఫిమరోజియా 5 మిల్లీ లీటర్లు లీటర్ నీటి కలిపి పిచికారి చేయడం వలన సమర్ధవంతంగా నివారించవచ్చని తెలిపారు. కార్యక్రములో విహెచ్ఎ రోషన్ అరా, రైతులు పాల్గొన్నారు.

టీడీపీ జాతీయనేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నేతృత్వంలో

నల్లారి అమరనాథ రెడ్డి 37వవర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: కలికిరి మాజీమంత్రి, ఎమ్మెల్యే, నల్లారి అమరనాథ రెడ్డి 37వ వర్ధంతి వేడుకలు పీలేరు నియోజక వర్గం కలికిరి, చింతపర్తి, కేవీ.పల్లి, గుఱ్ఱం కొండ మండలాల్లో ఘనంగా జరిగాయి. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కలికిరి నగిరిపల్లిలో స్వర్గీయ అమరనాథ రెడ్డి సమాధిని సందర్శించారు. అనంతరం కలికిరి పట్టణం మార్కెట్ యార్డ్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమానికి టీడీపీ నేతలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున అక్కడికి చేరుకొని నల్లారి అమరనాథ రెడ్డి అమర్ రహే, కిషోర్ కుమార్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నల్లారి అమర నాధరెడ్డి పీలేరు నియోజక వర్గం నుండి ఎన్నో పర్యాయాలు గెలుపొంది మంత్రిగా ఎమ్మెల్యేగా పనిచేసి ఎన్నోసేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి,నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి,ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరు వయ్యారని, అందరి గుండెల్లో సుస్థిర స్థానం పొందారని, ఆయన సేవలు మరువ లేనివని కొనియాడారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పుంగనూరు నియోజకవర్గ బాధ్యులు చల్లా రామచంద్రా రెడ్డి, నల్లారి లక్ష్మీకర రెడ్డి,నల్లారి చంద్రారెడ్డి, కలికిరి సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ రెడ్డి,వాసునూరి చంద్రశేఖర్, పులి సత్య నారాయణ రెడ్డి,పురం రామ్మూర్తి, సురేష్ కుమార్ రెడ్డి(కంచిసూరి) ఎర్రంరెడ్డి, గిరీష్,అవినాష్ రెడ్డి,నిజాముద్దీన్,పసుపులేటి లక్ష్మీకర,డి చంద్రశేఖర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనాథరెడ్డి, షామియాన జయన్న, మురళీమోహన్, ఖాదర్,సుబ్బయ్య,ఖాజాపేర్, ముస్తఫా హాజరత్, వైజాగ్ బాషా, షర్ఫుద్దీన్, అగస్తీశ్వర,వర్మ,మల్ రెడ్డి,వాటర్ షెడ్ రవి,జనార్దన్ గౌడ్,వెంకట నారాయణ రెడ్డి,రెడ్డెప్పరెడ్డి మేడికుర్తి సూరి,మాలతి, మునాఫ్,అఫ్రోజ్,సనావుల్లా, షౌఖత్, ఛాన్ బాషా,ఖాదర్, హనీఫ్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ: పీడీ

విశాలాంధ్ర-వాల్మీకిపురం : అంగన్వాడీ కేంద్రాల్లోని గర్భవతులు, బాలింతలు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర పరిధిలోని గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. ప్రతి రోజు పాలు, గుడ్లతో పాటు భోజనాన్ని అందించాలన్నారు. నిత్యం గర్భవతు లకు కాల్షియం, ఐరన్ మాత్రలు తీసుకునేలా చర్యలు తీసుకో వాల న్నారు. పిల్లల బరువు, ఎత్తు పరిశీలించాలని, కాన్పులన్నీ ప్రభుత్వాసు పత్రిల్లోనే జరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు. అనంతరం గర్భవతులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో సిడిపిఒ భారతి, ఎంఎలెచ్పి మౌనిక, వైసిపి నాయకులు గర్భవతులు, ఆనంద, చంద్రశేఖర్, రవి, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - రామాపురం : ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని అప్పుడే ఉజ్వల భవిష్యత్తు కు దోహదపడు తుందని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు మండలంలోని నీలకంఠరావుపేట దర్బార్ సాయి మందిరంలో గురువారం ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఆయన పంపిణీ చేశారు దర్గాలోని సాయి మందిర్ దర్గా స్వామిజి మాతాజీ సమాధుల వద్ద పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం తరగతి గదులు దాతల సహకారం అన్ని రకాల మౌలిక వసతులతో ఉన్న ఈ పాఠశాలలో విద్యార్థులు మంచిగా చదివి ఉత్తీర్ణతా శాతం పెంచు కోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. విశ్రాంత ఉపాధ్యా యుడు గడికోటకు వంశానికి ముఖ్య అనుచరుడు అయిన సి ఎస్ అబ్దుల్ హుస్సేన్ మోహన్ రెడ్డి ను పరామర్శించారు. ఇటీవల అనారోగ్య పరిస్థితుల కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలిసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే అక్కడే ఉన్న మరో విశ్రాంతి ఉపాధ్యాయులు సిఎస్ షేక్ హుస్సేన్ ను కూడా పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి సర్పంచ్ అయుబ్ ఖాన్ జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ సహదేవ రెడ్డి పురుషోత్తం రెడ్డి రామ సుబ్బారెడ్డి ఇంతియాజ్ దర్బార్ అబ్దుల్ రజాక్ మహేష్ పాఠశాల కరస్పాండ్ సత్యమయ్య శంకరయ్యవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే చొరవతో 15 లక్షలకు రోడ్లు మంజూరు

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక కలికిరి మండలం లో ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి నిధులతో, మరియు ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 15 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డును కలికిరి మండలం మూరే వాండ్ల పల్లి లో వైసిపి నాయకుడు రఘు ఆధ్వర్యంలో నిధుల మంజూరైనట్లు మూర్యవాండ్లపల్లి మెయిన్ రోడ్డు నందు దాదాపు కొన్ని సంవత్సరాలుగా చాలా చాలా అధ్వానపు పరిస్థితుల్లో ఉన్నటువంటి రోడ్డుకు మరమ్మతులు వచ్చినదానిగాను గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ యువ నాయకులు వేంపల్లి బావాజీ, గ్రామ కన్వీనర్ వీరభద్రయ్య పాల్గొన్నారు.

ఎంఎస్ పీ, ఎంఆర్ పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో మనోహర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ (హన్మకొండ) అంబేద్కర్ భవన్ లో ఎంఎస్ పీ, ఎంఆర్ పీఎస్ అన్ని అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశంలో అన్నమయ్య జిల్లా ఎంఆర్ పీఎస్ అధ్యక్షుడు మనోహర్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు ఎజెండా ప్రవేశపెట్టారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం నెల రోజుల వ్యవధిలో నిర్వహించబోయే ఛలో హైదరాబాద్ విజయవంతం చేయటం, అందుకోసం పని విభజన, లక్షలాదిగా జనాల్ని సమీకరించడం మీద చర్చ జరిగిందని మనోహర్ తెలిపారు. ఈ సమావేశానికి స్వాగత ఉపన్యాసం ఎం ఎస్ పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ గారు చేయగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ సభాధ్యక్షులుగా వ్యవహరించారు.

రెండు మాధ్యమాల్లోనూ పరీక్షలు నిర్వహించాలి

విశాలాంధ్ర-కలికిరి : ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి నుండి పరీక్షలన్నీ ఆంగ్ల మాధ్యమంలోనే నిర్వహించాలని విద్యాశాఖ ప్రిన్స్ పుల్ సెక్రటరీ ప్రకటించడాన్ని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్ ఖండించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు ఇప్పుడపుడే ఆంగ్లమాధ్యమంలో పరీక్షలు రాసేటంత ప్రావీణ్యం సంపాదించలేదని, అలాంటి సందర్భంలో పూర్తి ఆంగ్లమాధ్యమంలో పరీక్షలు నిర్వహణ సాధ్యపడదని కావున తమ నిర్ణయాన్ని విరమించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు పై పనిభారం అధికమైతోందని, అత్యధిక ప్రాథ మిక పాఠశాలలు ఏకోపాధ్యాయులతో సాగుతూ, సెమిస్టర్ వారి అధిక సిలబస్ భారంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణం ప్రతీ ఏకోపాధ్యాయ పాఠశాలల్లో డిఎస్‌సి నిర్వహించేవరకు తాత్కాలిక అకడమిక్ ఇన్స్ట్రక్టర్సన్న నియమించాలని సూచించారు. ఏకోపాధ్యాయులతోనే బడులు కొనసాగిస్తూ విద్యా ప్రమాణాలు పెరగాలని ఆశించడం అత్యాసేనన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వ పథకాలు, ఆన్లైన్ పనులు, నాడునేడు పనులు భారంగా మారుతూ సమయం వృధా అవుతోందన్నారు. ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. గ్రామీణ బడులలో చదువుతున్న పేద విద్యార్థులు కు నిజంగా నాణ్యమైన విద్య అందాలంటే ఉపాధ్యాయులు ను బోధనకే పరిమితం చేసి, సిలబస్ తగ్గించి, ప్రతీ పాఠశాల కూ ఇద్దరు ఉపాధ్యాయులు తప్పక నియమించాలన్నారు.

కలికిరిలో ఉత్సవ విగ్రహ మహోత్సవం

విశాలాంధ్ర-కలికిరి : అంకాలమ్మ ఉత్సవ విగ్రహ మహోత్సవం కలికిరి అంకాలమ్మ గుడి వద్ద ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. కలికిరి క్రాస్ రోడ్డులోని కలకడ రోడ్డులో వెలసిన శ్రీ అంకాలమ్మ అమ్మవారి ఆలయంలో రెండు రోజుల పాటు ఉత్సవ విగ్రహ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. మొదటి రోజు గణపతి పూజతో మొదలై రాత్రంతా అమ్మవారి కీర్తనలు, భజన లతో భక్తులు అమ్మవారి సేవలో తరించారు. రెండవ రోజు శుక్రవారం ఉదయం 6 గంటలకు కలాన్యాసం, మహా పూర్ణాహుతి, విగ్రహ అలంకారం, మహా నిరా జనం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేశారు. సాయంత్రం నుంచి పురవీధుల్లో ఉత్సవ విగ్రహాలను మెరివిని చేయడంతో పట్టణంలోని ప్రజలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- వాల్మీకిపురం : ఈనెల 13 నుంచి జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టు ఇన్చార్జి జడ్జి అనీఫా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులు, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, బ్యాంకు లోన్లు తదితర వాటిని పరిష్కరించుకోవడం కోసం లోక్ అదాలత్ ఒక చక్కటి వేదిక అన్నారు. అన్ని శాఖల అధికారులు, పోలీసులు కక్షి దారులకు అవగాహన కల్పించి, అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నో ఏళ్లుగా కోర్టులు చుట్టూ తిరుగుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సుఖవంతమైన జీవితాలను గడపాలని ఆమె సూచించారు.

కాంగ్రెస్ లో మైనార్టీలకు పెద్దపీట

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లో మైనార్టీలకు పెద్ద పీట వేస్తారని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపినట్లు రాయచోటి సమన్వయ కమిటీ సమన్వయకర్త ఎస్ అల్లా బకాష్ (సి ఎల్ పి) అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోవు అసెంబ్లీ లోక్ సభ ఎన్నికల్లో పది లోక్షభ స్థానాలకు అత్యధికంగా శాసనసభ స్థానాలకు మైనార్టీ అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఆయన తెలిపార ని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో అత్యధికంగా మైనార్టీలు ప్రాణ త్యాగాలు చేశారని పిసిసి కొనియాడారు. మసీదులు కబరస్థాన్లు మరమ్మత్తుల కు అధిక శాతం నిధులు కేటాయించింది కాంగ్రెస్ పార్టీ నేనని ,వోక్స్ బోర్డ్ ఆస్తులు టిడిపి ,వైసిపి హయాంలో పూర్తిస్థాయిలో అన్యాక్రాంతమయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు . ఏదేమైనా మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీని పెద్ద పీట వేస్తుందని అల్లా బకస్ పేర్కొన్నారు. ఇదే తరుణంలో అన్నమయ్య జిల్లా లో మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ రాజకీయంగాను, కార్పొరేషన్ పరంగాను అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని అన్నారు. మైనార్టీ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఖదీర్, ఆర్టిఐ చైర్మన్ అమీర్ భాష, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజుద్దీన్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గాలివీడు-1 వైస్ ఎంపీపీగా యదుభూషన్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: మండల ఒకటవ నూతన వైస్ ఎంపీపీగా మిట్టపల్లి యదుభూషన్ రెడ్డిని ఎంపీటీసీ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గాలివీడు మండలానికి రెండు వైస్ ఎంపీపీ స్థానాలు కేటాయించగా గతంలో ఒకటవ వైస్ ఎంపీపీగా వున్న పద్మావతమ్మ ఎంపీపీ పదవిని చేపట్టడం అందరికీ తెలిసిన విషయమే.దీంతో ఖాళీగా ఉన్న ఒకటవ వైస్ ఎంపీపీ స్థానానికి గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి బాలమునయ్య సమక్షంలో గాలివీడు రెండవ వైస్ ఎంపీపీగా వున్న మిట్టపల్లి యదుభూషన్ రెడ్డిని ఎంపిటిసిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ధ్రువీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటింగ్ లో పాల్గొన్న ఎంపీటీసీలకు,తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపీ పద్మావతమ్మ,ఎంపిడిఓ శ్రీనువాసులు రెడ్డి,ఈవోపీఆర్డీ శేఖర్ నాయక్,ఏఓ జాబీర్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి,పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

రాయచోటి నియోజక వర్గంలో యజ్ఞంలా కొనసాగుతున్న గడప గడప కు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైసిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజక వర్గంలో చేపట్టిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నాటికి 75 సచివాలయాలు పూర్తి చేసుకుని విజయంతంగా ముందుకు సాగుతున్నారు.నియోజక వర్గ పరిధిలోని మొత్తం 98 సచివాలయాలలో నేటికి 75 సచివాలయాలలో గడప గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేసి సుమారు 75 వేలకు పైగా ఇళ్లను శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. శ్రీకాంత్ రెడ్డి మొదటి రోజు నుండి 150 వ రోజు వరకు జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహించారు.పల్లె పల్లెనా, గ్రామ గ్రామానా,ప్రతి ఇంటా శ్రీకాంత్ రెడ్డి కి స్వాగతాలు,ఆత్మీయ ఆదరణ ,ఆప్యాయతలు లభించాయి. శ్రీకాంత్ రెడ్డి రాకతో ఊరూరా ఉత్సాహ భరిత, పండుగ వాతావరణం నెలకొంది అన్ని ప్రాంతాలలలోనూ,అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన లభించింది.ఈ 75 సచివాలయాల పరిధిలో షెడ్యూల్ ప్రకారం ఎంచుకున్న గ్రామాలు, వార్డు లలో ప్రతి గడప కు వెళ్లి,ప్రభుత్వ పథకాలును వివరిస్తూ ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలను ఆప్యాయంగా శ్రీకాంత్ రెడ్డి పలకరించారు.అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి వారి సమక్షంలోనే అధికారులుతో విచారింపచేసి పథకాలు అందేలా చేయడంలో సఫలీకృతులయ్యారు. వర్షం, చలి,ఎండ ను లెక్క చేయకుండా సమస్యల పరిష్కార దిశగా శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం సాగిందని చెప్పవచ్చు.కొన్ని కొన్ని రోజులలో ఉదయం 5.30 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తే రాత్రి 9గంటల వరకు నిర్విరామంగా నిర్వహించిన సందర్భాలు ఉండడం విశేషం. ఒక వైపు నియోజక వర్గంలో అభివృద్ధి పనులు,పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండడం,నియోజక వర్గ,జిల్లా వ్యాప్తంగా జరిగే అభివృద్ధి , ప్రభుత్వ,ప్రయివేట్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, మరో వైపు రాష్ట్ర రాజధానిలో నియోజక వర్గ అభివృద్ధి పనులుపై ఉన్నతాధికారులును కలవడంతో పాటు వీలున్నప్పుడల్లా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా శ్రీకాంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు. అర్హతే ఆధారంగా జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రతి ఇంటికి మూడు నాలుగు పథకాలు అందడంతో ప్రజల మోములలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

రాయచోటి నియోజక వర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం పూర్తయిన సచివాలయాల వివరాలు

రాయచోటి మున్సిపాలిటీ: 22 సచివాలయాలు.. బేతల్ కాలనీ, కొత్తపల్లె, కొత్తపల్లె1, కొత్తపల్లె2, కొత్తపేట స్ట్రీట్, బోస్ నగర్4,మహబూబ్ నగర్ స్ట్రీట్, మహబూబ్ బాష స్ట్రీట్, సుబ్బారెడ్డి స్ట్రీట్, ఎస్ ఎన్ కాలనీ1,బోస్ నగర్2,బోస్ నగర్ 3,రామాపురం, కె రామాపురం, పాత రాయచోటి, బ్రాహ్మణ స్ట్రీట్,ఎగువ అబ్బవరం, మాసాపేట1, మాసాపేట 2,వాల్మీకి స్ట్రీట్,భట్టు స్ట్రీట్, గాలివీడు రోడ్ సచివాలయాలు.

లక్కిరెడ్డిపల్లె మండలం:8 సచివాలయాలు... కుర్నూతల ,దిన్నెపాడు,ఈడిగపల్లె, లక్కిరెడ్డిపల్లె 1 అండ్2, దప్పేపల్లె, కొనంపేట,పందిళ్ళపల్లె ,గాలివీడు మండలంలో 13 సచివాలయాలు.. నూలివీడు, గాలివీడు1,2,3 ,గోరాన్ చెరువు, గరుగుపల్లె, గుండ్లచెరువు, గోపనపల్లె,పందికుంట,కొర్లకుంట, వెలిగల్లు, తూముకుంట, సిసి పల్లె రాయచోటి రూరల్‌లో 8 సచివాలయాలు.. చెన్నముక్కపల్లె2, మాధవరం1,2, యండపల్లె,కాటిమాయకుంట,పెమ్మాడపల్లె, డి అబ్బవరం, శిబ్యాల, చిన్నమండెం మండలంలో 6 సచివాలయాలు.. చిన్నమండెం1,2, బోడిరెడ్డిగారిపల్లె, దేవలంపేట, దేవగుడిపల్లె,బోనమల రామాపురం మండ లంలో 10 సచివాలయాలు.. గువ్వల చెరు వు, గోపగుడిపల్లె,సూర్యనారాయణ పురం, నీలకంఠ రావుపేట, బయారెడ్డిగారిపల్లె, సరస్వతిపల్లె, కల్పనాయుని చెరువు, బండపల్లె, కుమ్మరపల్లె,చిట్లూరు, సంబేపల్లె మండలం లో 9 సచివాలయాలు.. దుద్యాల,మోటకట్ల, ఎస్ సోమవరం, గుట్టికుంట్ల1 అండ్ 2, గుట్టపల్లె, శెట్టిపల్లె, దేవపట్ల ,నాగిరెడ్డిగారిపల్లె

గడప గడపనా అభివృద్ధి పనులు: ప్రతి సచివాలయానికి రూ 20 లక్షల గడప గడప నిధులు...: స్థానిక సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం సచివాలయానికి రూ 20 లక్షల చొప్పుననిధులు మంజూరు చేసింది. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి వచ్చిన మౌలిక వసతుల సమస్యలును గుర్తించి,ఆయా పనులకు తీర్మానం చేయించి,నిధులు మంజూరు చేయించి,ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, శ్రద్ధ కనపరుస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే షాజహాన్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గురువారం భాను హరి రెసిడెన్సి నందు భవిష్యత్ గ్యారంటీ చైతన్య రథయాత్రకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాని టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు(గుట్ట బాబు) శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షాజహాన్ భాషా మాట్లాడుతూ రాబోయేది మన టిడిపి ప్రభుత్వం, మీరంతా కష్టపడి టిడిపి పార్టీని గెలిపించాలని కోరారు. యువ గళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపారు. మిగతా 2000 కిలోమీటర్ల పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామాంజులు, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం సుబ్బయ్య నాయుడు, ఉపాధ్యక్షుడు మాధవరం శబరిష్, రాయచోటి అధ్యక్షులు షేక్ జిలాన్ భాష, ప్రధాన కార్యదర్శి కుర్రపోతుల శివశంకర్, మదనపల్లికి చెందిన రాగినేని రఘుపతి నాయుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రూరల్ అధ్యక్షులు జగన్, టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాయచోటి నియోజకవర్గ కమిటీ సభ్యులు కసినేని విశ్వనాథ నాయుడు, బడుగు వాసు, రెడ్డయ్య, వెంకట్రామ, శశి, విశ్వనాథ, పురుషోత్తం, గురు, గోపి, సుధాకర్, సహదేవ, తదితరులు పాల్గొన్నారు.